


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 22-09-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 12 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భూమి కుంభకోణాలపై కలెక్టర్లు

# అప్రమత్తంగా ఉండాలి

- త్వరలో ఇసుక కార్పొరేషన్ ఏర్పాటు
- భూమి రికార్డుల పరిశీలన కు ప్రత్యేక కమిటీ
- రాష్ట్రంలో 25 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం
- ఎన్ఏడి ఫ్లైఓవర్ వేగంగా పూర్తి చేయాలి
- మెట్రో రైలు, భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి
- రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి



విశాఖపట్నం: భూమి రికార్డులోని లొసుగులను ఆధారంగా తీసుకొని అక్రమార్కులు భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు మొదలైన కుంభకోణాలకు పాల్పడే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ భూములపై అప్రమత్తంగా ఉండాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి అయిన రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎంతటి వ్యక్తులైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. భూమి రికార్డులు కాలక్రమంలో కొంతమంది నాయకులు ఉద్యోగులు పట్టాదారులకు తెలియకుండా మార్పులు చేర్పులు చేయడంతో పాటు సదరు భూముల డాక్యుమెంట్లు చేతులు మారడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారానికి కమిటీ వేయడం జరిగిందని, క్లిష్టమైన ఈ సమస్యను పరిష్కరించడానికి సమయం పడుతుందన్నారు. ఇసుక త్రవ్వకాలు, అమ్మకం, సరఫరాలో చాలా సమస్యలను ప్రభుత్వం దృష్టికి వచ్చాయన్నారు. ప్రస్తుతం ఉన్న 43 రీచ్‌లను పెంచడం, కాంట్రాక్టర్‌లను ఎక్కువ చేయడం జరుగుతుందన్నారు. రోబో (రాక్) శాండ్ సరఫరా చేసేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. కృత్రిమ కొరతను సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరిస్తా మన్నారు. రైతు భరోసా, అమ్మ ఒడి, ఇళ్ల స్థలాలు పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రతిష్టాత్మక పథకాలుగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు వాలంటీర్ల నియామకంలో తరువాయి 2లో..

## రాయలసీమలో ప్రతీ డ్యామ్‌ను

# నీటితో నింపుతాం

వరద బాధితులకు
రూ.2 వేలు అదనపు సాయం

ఇళ్లు కట్టించి ఇస్తాం

గోదావరి, కృష్ణ అనుసంధాన
ప్రయత్నానికి శాశ్వత పరిష్కారం

సీఎం జగన్ మోహన్ రెడ్డి



కర్నూలు: నంద్యాలలో నెలకొన్న వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. దేవుడి దయ వల్ల రాయలసీమలో వర్షాలు బాగా కురిసి వర్షపాతం సాధారణ స్థాయికి వచ్చిందన్నారు. నంద్యాల డివిజన్‌లో 17 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదు తరువాయి 2లో..

## పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ



- 'చంద్రబాబు రాష్ట్ర ఖజానాను దోపిడి చేశారు'
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారథి

తాడేపల్లి : రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చడం కోసం ముఖ్యమంత్రి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని పెనమలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే లక్ష 27 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారని ప్రశంసించారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ జరిగిందని, వెనకబడిన కులాలకు చెందినవారు, మహిళలు, రైతు కుమారులు ఉన్నతమైన ర్యాంకులు సాధించారని తెలిపారు. గతంలో లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా చంద్రబాబు నాయుడు భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజల్లో అపోహలు, చిచ్చు పెట్టేందుకు ఎల్లో మీడియా ప్రయత్నిస్తోందని, ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చూసి ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు తరువాయి 2లో..

## డీఎస్సీ ప్రొవిజినల్ సెలక్షన్ అభ్యర్థుల జాబితా

### 23 నుంచి 25 వరకు ధ్రువపత్రాల పరిశీలన

అమరావతి: డీఎస్సీ 2018 ప్రొవిజనల్ సెలక్షన్ జాబితాలో ఉన్న పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్లు, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ అభ్యర్థుల వివరాలను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. వీటిని https://schooledu.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కె.సంధ్యారాణి తెలిపారు. ప్రొవిజనల్ సెలక్షన్ జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈనెల 21, 22 తేదీల్లో తమ సర్టిఫికెట్లను వెబ్‌సైట్లో తప్పకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 23న పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్ అభ్యర్థుల సర్టిఫికెట్లను, సెప్టెంబర్ 24, 25 తేదీల్లో ట్రయిన్డ్ గ్రాడ్యుయేషన్ టీచర్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేస్తామని చెప్పారు. మొదటి ప్రొవిజినల్ సెలక్షన్ లిస్ట్ ప్రకారం ఉద్యోగ అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వివరించారు.

## విజయవంతంగా రివర్స్ టెండరింగ్

- ఈ ప్రక్రియ ద్వారా రూ. 58 కోట్లు ఆదా అయ్యాయి
- చంద్రబాబు ఇకనైన చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- దేశానికి ఆదర్శంగా సీఎం జగన్
- ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్‌కుమార్



అమరావతి: దేశంలోనే మొట్టమొదటి రివర్స్ టెండరింగ్ సక్సెస్ అయిందని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనుల్లో రివర్స్ టెండర్ల ద్వారా గతం కంటే 20.33 శాతం మిగులు లభించిందని, మొత్తం రూ. 290 కోట్ల పనుల్లో దాదాపు రూ. 58 కోట్లు ఖజానాకు ఆదా అయ్యాయని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మరిన్ని టెండర్లలో రివర్స్ టెండరింగ్ అమలుచేస్తామని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రివర్స్ టెండర్లలో విజయం సాధించి.. తరువాయి 2లో..

## మా తదుపరి లక్ష్యం గగన్‌యాన్



భువనేశ్వర్: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో భారీ ప్రయోగానికి శ్రీకారం చుట్టబోతోంది. చంద్రయాన్-2 ప్రయోగం 98శాతం విజయం సాధించిందన్న ఇస్రో ఛైర్మన్ శివన్.. ఇక తమ తదుపరి లక్ష్యం గగన్‌యాన్ అని ప్రకటించారు. శనివారం ఆయన ఐఐటీ భువనేశ్వర్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రయాన్-2లోని ఎనిమిది పరికరాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని వివరించారు. ఇక విక్రమ్ ల్యాండర్ ఆచూకీ కోసం తాము ఎంతో శ్రమించామని తరువాయి 2లో..




## టీడీపీ మాజీ ఎంపీ

# శివప్రసాద్ కన్నుమూత



తిరుపతి: టీడీపీ మాజీ ఎంపీ శివప్రసాద్ (68) శనివారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన.. చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం మధ్యాహ్నం శివప్రసాద్ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు మీడియాకు వెల్లడించారు.

శివప్రసాద్ ఇకలేరన్న విషయం తెలుసుకున్న అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు. శివప్రసాద్ సొంతూరు చిత్తూరు జిల్లాలోని పూటిపల్లి. 1951 జూలై 11న నాగయ్య, చెంగమ్మ దంపతులకు నాటి మద్రాస్ రాష్ట్రంలో జన్మించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు.

ఇక్కడే ప్రస్తుత టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడితో పరిచయం ఏర్పడింది. అలా వారిద్దరూ మంచి ఆప్తులుగా ఉన్నారు. శివప్రసాద్ పలు సినిమాల్లో కూడా నటించారు. వైద్యుడిగా సేవలందిస్తూనే ఆయన సినీ రంగంలోకి ప్రవేశించారు. అనేక సినిమాల్లో చిన్నచిన్న పాత్రలు చేశారు. అంతేకాదు.. పలు చిత్రాలకు శివప్రసాద్ దర్శకత్వం వహించారు కూడా.

ఇదిలా ఉంటే.. 2009, 2014 టీడీపీ తరపున ఎంపీగా పోటీచేసి శివప్రాద్ విజయం సాధించారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రెడ్డెప్ప చేతిలో ఓడిపోయారు.

### శివప్రసాద్ మృతిపై జనసేనాని స్పందన

టీడీపీ మాజీ ఎంపీ శివప్రసాద్ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా, మీడియా ముందుకు వచ్చి స్పందిస్తున్నారు. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

### చాలా బాధపడ్డా..!

రాష్ట్ర విభజన సమయంలోనం, తదుపరి ప్రత్యేక హోదా డిమాండ్‌పైనా పార్లమెంట్ లో శివప్రసాద్ తనదైన శైలిలో స్పందించారు. తనలోని కళాకారుడి ద్వారా పలు రీతుల్లో నిరసనలు చేపట్టారు. శివప్రసాద్ తుది శ్వాస విడిచారని తెలిసి చాలా బాధపడ్డాను. నటుడిగా అటు చలన చిత్ర రంగం తరువాయి 7లో..

### ఫైర్ బ్రాండ్ రోజాకు గురువు శివప్రసాద్

పొలిటికల్ ఫైర్ బ్రాండ్ రోజాను వెండితెరకు శివప్రసాదే పరిచయం చేశారు. అప్పటికే 60కి పైగా సినిమాల్లో నటించిన ఆయన.. దర్శకుడిగా తొలి సినిమా మొదలుపెట్టినప్పుడు హీరోగా రాజేంద్రప్రసాద్‌ను అనుకున్నారు. హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకోవాలనుకున్నారు. దీని గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. భారతీరాజా శిష్యుణ్ని నేను. ఆయన తన సినిమాలకు కొత్త వాళ్లను ఎంపిక చేస్తుంటారు. నేను కూడా కొత్త అమ్మాయిని సినీ తెరకు పరిచయం చేద్దామనుకున్నాను. రాయలసీమ అమ్మాయి కోసం ప్రయత్నించాను. ఫలితం కనపడలేదు. చివరకు కేరళ అమ్మాయి కోసం ఓ నర్సింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లాను. లోపలికి వెళితే.. అక్కడున్న వాళ్లలో ఎవరూ నచ్చలేదు. వారి ఆఫీసు రూములో ఓ అమ్మాయి ఫొటో కనిపించింది. చక్కగా ఉంది. అక్కడున్న సూపరింటెండెంట్ సహాయంతో ఆ అమ్మాయి ఇంటికి వెళ్లాను. నన్ను చూడగానే బిత్తర చూపులు చూసింది. ఆ తరువాయి 7లో..

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు




సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి

చోడవరం : పట్టణంలోని ఉషోదయ కళాశాలలో గురజాడ అప్పారావు 150 వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కృష్ణకుమారి, సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి పాల్గొని సమాజానికి గురజాడ అప్పారావు చేసిన సేవలను కొనియాడారు.

అనంతరం విద్యార్ధులకు దేశభక్తిగీతాల పోటీలు, బాల్య వివాహాల రద్దు తదితర అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఎస్.వెంకటవాసు, బి.వై.ఎఫ్. ఐ.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అడివివరం గ్రంథాలయంలో
## గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడకలు



సింహాచలం : 72 వ వార్డు అడివివరం శాఖా గ్రంథాలయంలో సాహిత్య రంగంలో మహోన్నతమైన వ్యక్తి శ్రీ గురజాడ వెంకట అప్పారావు 157 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి పటానికి పులమాల వేసి నివళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుష్యులోయ్ అనే అద్భుత గీత రచనతో దేశభక్తి భావం పెంచరన్నారు అంతే కాకుండా చిన్న వయస్సులో ఆడపిల్లలకు డబ్బు ఆశతో పెళ్లి చేయడానికి ఇతివ ృత్తంగా కన్యాశుల్కం రచించారని ఎం రాజు అన్నారుఈ కార్యక్రమం గ్రంధాలయ అధికారి రాజు గారి ఆధ్వర్యంలో జరుగగా ఈ కార్యక్రమంలో ఇతర అతిథులు పాఠకులు పాల్గొన్నారు.

### పూడిమడకలో సముద్ర తీరప్రాంతాన్ని
## పరిశుభ్రం చేసిన మెరైన్ పోలీసులు



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడక సముద్ర తీరప్రాంతంలో శనివారం అంతర్జాతీయ సముద్ర తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా స్థానిక మెరైన్ పోలీసులు చెత్తను, ప్లాస్టిక్ వస్తువులను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మెరైన్ ఎస్ ఐ లు రామకృష్ణ, విశ్వనాథ్, ఎస్ఐ, మెరైన్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### కార్పొరేషన్ రుణాల పెంపుపై
## మంత్రి హామీ

రోలుగుంట : బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న యూనిట్లను మండలానికి కేటాయించిన దానికన్నా కాస్త పెంచుతామని ఆ శాఖ మంత్రి శంకరనారాయణ హామీ ఇచ్చినట్లు వైసిపి మండల నాయకులు పోతల లక్ష్మీశ్రీనివాస్ తెలిపారు. రుణ యూనిట్లు మంజూరు పెంపుదలపై అమరావతి వెళ్లిన ఆయన ఫోన్‌లో మాట్లాడారు. మండలంలో ఆదాయ వనరుల విషయం, ఇక్కడ జీవన పరిస్థితులపై వివరిస్తూ నివేదికను తయారు చేసి అందజేయడం జరిగిందన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. బీద, బడుగ వర్గాల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని, దీనిలో భాగంగా మండలానికి అధికంగానే రుణ యూనిట్లు పెంచుతామని హామీ ఇచ్చారని వివరించారు.

## 50 కేజీల గంజాయి పట్టివేత



నర్సీపట్నం : విశాఖజిల్లా ఏజెన్సీ నుంచి అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయిని నర్సీపట్నం టౌన్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. గంజాయి మూటలను తరలిస్తున్న ఐదుగురు మహిళలను నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో పోలీసులు పట్టుకున్నారు. అనంతపురం జిల్లా బత్తలపల్లికి చెందిన గుజ్జల సుంకరమ్మ(58), గుజ్జల ముత్యాలమ్మ(21), గుజ్జల కవిత(23), చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన గురిశేలి అరుణ(45), గురిశేలి శాంతి(28)లను పట్టుకున్నట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ లక్ష్మణరావు తెలిపారు.

### ఘనంగా శారదాస్కూల్
## వ్యవస్థాపక దినోత్సవం



మాట్లాడుతున్న సిఐ సిహెచ్.లక్ష్మణరావు

నర్సీపట్నం : శారదాస్కూల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా నర్సీపట్నం టౌన్ సిఐ సిహెచ్.లక్ష్మణరావు హాజరై విద్యార్థుల నుండి కవాతు ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులచే ప్రమాణ స్వీకార కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్ బంగ్రారాజు మాట్లాడుతూ సేవాభావంతో ఏర్పడిన పాఠశాల శారదా స్కూల్ అన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ సిఐకి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషారత్నం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కుమార్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉద్యోగాల సృష్టికర్త, ప్రియతమ నాయకుడు
## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 100 రోజులలో 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చి, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా 1.30 వేల శాశ్వత ఉద్యోగాలు ఇవ్వడాన్ని హర్షిస్తూ వైఎస్ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్శిటీ మెయిన్ గేట్ వద్ద ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా 100 రోజులలో 1.30 వేల గ్రామ సచివాలయ కార్యదర్శి ఉద్యోగాఉలు ఇచ్చిన ముఖ్యమంత్రి 11 రోజులలో పరీక్షలు నిర్వహించి, రిజల్ట్ ప్రకటించిన రికార్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సాధ్యమని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటికి ఒక ఉద్యోగమని హామీ ఇచ్చి యువతను మోసం చేశారన్నారు. అయితే కొంతమంది వైయస్.జగన్ అభివృద్ధి పథకాలు, ప్రజాదరణ చూడలేక గ్రామ సచివాలయ పరీక్ష పత్రం లీకు అయ్యిందని దుష్ప్రచారం చేయడం హేయమైన చర్య అని అన్నారు. అటువంటి ప్రచారాలు ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ అధ్యక్షులు బి.మోహన్‌బాబు, టి.సురేష్, ఎం.కల్యాణ్, బి.జోగారావు, క్రాంతికిరణ్, నరేష్, పవన్, అశోక్, వాసు, బద్రి, సంజయ్, వెంకటేష్ మరియు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు, వి.సత్యనారాయణ, రొంగలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి గురజాడకు ఘననివాళి



విశాఖపట్నం : మహాకవి గురజాడ 157వ జయంతి పురస్కరించుకొని శనివారం ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద గురజాడ విగ్రహం వద్ద ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. సాహితీస్రవంతి, ఐద్వా విశాఖ నగర కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించ బడిన ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక. ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురజాడ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అజశర్మ మాట్లాడుతూ మహాకవి గురజాడ సుమారు 130 ఏళ్ళ క్రితం ఏ రుగ్మాతలపై తన కలం ఎక్కుపెట్టారో ఆ రుగ్మాతలు నేడు కూడా సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. ప్రజలందరూ కుల,మత భేదాలు మరచి అన్నదమ్ములవలె మెలగాలని, సొంతలాభం కొంత మానుకొని పొరుగు వానికి తోడుపడమని ఉద్బోధించాడని అయితే నేటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నాయని, కుల, మత భేదాలు రెచ్చగొట్టి ప్రజలను చీల్చి, పాలకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీల అభ్యున్నతి కోసం గురజాడ తన సాహిత్యాన్ని ఆయుధంగా వాడారని అయితే నేడు స్త్రీలపై అత్యా చారాలు పెరగడమే గాక అటువంటి అకృత్యా లకు ప్రజాపతినిధులే పాల్పడడం వీరికి పాలకులు కొమ్ముకాయడం అత్యంత శోచనీయం అన్నారు. గురజాడ ఆశించిన సమాజం కోసం మరింత పట్టుదలతో అందరం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాహితీస్రవంతి అధ్యక్షులు ఎవి రమణారావు, కార్యదర్శి ఎన్.శ్రీని వాస్, ఐద్వా నాయకులు మాధవి, ఆర్.వరలక్ష్మి, కె.మణి, అరసం నాయకులు అనంతరావు, శ్యాంసుందర్, సమాజచైతన్య వేదిక నాయకులు రాంప్రభు, మూర్తి జె.వి.వి. నాయ కులు చిలకామూర్తి, శివనాగేశ్వర రావు, యుటిఎఫ్ నాయకులు వై.ఆర్.కె ప్రసాద్, ప్రజానాట్యమండలి కార్యదర్శి జి.రమణ తదితరులు పాల్గొన్నారు.గురజాడ రచించిన దేశభక్తి గేయాన్ని ఆహూతులందరూ ఏకకంఠంతో ఆలపించారు.

మొదటి పేజీ తరువాయి

## భూమి కుంభకోణాలపై కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

98% ప్రజల అభినందనలు పొందామన్నారు.104, 108 వాహనాలు స్వర్గీయ వైయస్ హయాంలో పని చేసిన విధంగానే నిర్వహణకు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై ముఖ్యమంత్రి అధికారులతో ప్రజాప్రతినిధులతో ప్రతివారం సమీక్ష చేస్తున్నారన్నారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యమంత్రి ఆశయాలను అర్థం చేసుకొని వాటికి అనుకూలంగా పని చేయాలని పిలుపునిచ్చారు.. పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంతోపాటు లక్షా ఇరవై ఆరు వేల వాలంటీర్లను నియమించడం చారిత్రాత్మక ఘట్టం గా అభివర్ణించారు. త్వరలో గ్రామ సచివాలయాలు ప్రారంభమవుతాయని గ్రామ స్వరాజ్యానికి నాంది పలుకు తాయని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విశాఖ నగరంలో గ్రామీణ ప్రాంతం ఏజన్సీలలో అధికారులు మరింత వేగవంతంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ రైవాడ ఆనకట్ట అభివృద్ధికి జీవీఎంసీ చెల్లించవలసిన వాటర్ సెస్ చెల్లించాలని కోరారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం విశాఖ నగరంలో 75 వేల మందికి గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో విశాఖపట్నం అద్భుతంగా అభివృద్ధి చెందిందన్నారు. పర్యాటకం, ఫార్మా, ఐటి రంగాలలో ఆనాటి అభివృద్ధి మళ్లీ చూస్తామని చెప్పారు. అరకు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు గ్రామీణ, గిరిజన సమస్యలపై మాట్లాడారు. జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ స్వాగతం చెబుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అందరికీ అవగాహన కలిగించేలా, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరూ పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం చేపట్టిన స్పందన కార్యక్రమానికి అనూహ్యమైన స్పందన వచ్చిందని, ప్రజలు తమ సమస్యలను ఎటువంటి భయం లేకుండా కలెక్టర్కు విన్నవించు కుంటున్నారని తెలిపారు. సామాన్యులకు ఇసుక అందించేందుకు రెవిన్యూ డివిజన్లో ఆర్ డి ఓ, డి.ఎస్.పి, మైనింగ్ శాఖ అధికారులతో ఒక కమిటీ వేయనున్నట్లు చెప్పారు. జీవీఎంసీ కమిషనర్ డా జి. సృజన మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. 60 శాతం ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఉన్నదని, 147పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించామని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సిబ్బంది కొరత మూలంగా కొన్ని చోట్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఈ సమావేశంలో అరకు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు జి. మాధవి, బి. వి. సత్యవతి, శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, జి. అమర్నాథ్, ఎ.అదీప్ రాజు శెట్టి ఫల్గుణ, వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ పి.కోటేశ్వరరావు, పోలీస్ కమిషనర్ ఆర్. కె. మీనా, ఎస్పి అట్టాడ బాపూజీ, జె సి ఎల్. శివ శంకర్, ఐటీడీఏ పీవో బాలాజీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమలో ప్రతీ డ్యామ్‌ను నీటితో నింపుతాం

అయ్యిందని తెలిపారు. భారీ వర్షాల వల్ల ఆర్ అండ్ బీ రోడ్లు, పీఆర్ రోడ్లు బాగా దెబ్బతిన్నాయని.. ఫలితంగా రూ. 784కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అంతేకాక 31వేల హెక్టార్లలో పంటనష్టం, 2వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయన్నారు. భవిష్యత్తులో కుందు నది పరివాహక ప్రాంతంలో, నంద్యాల ప్రాంతంలో వరద నష్టం జరగకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు జగన్. కృష్ణా ఆయకట్టు, రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి తెలంగాణ సీఎంతో మాట్లాడి గోదావరి నీళ్లను కృష్ణా నదికి అనుసంధానం చేయడానికి తగిన చర్యలు తీసుకోబోతున్నామని సీఎం జగన్ తెలిపారు. భవిష్యత్తులో రాయలసీమలోని ప్రతి డ్యామును నీటితో నింపుతామన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నంద్యాలలో చామ కాల్వ వెడల్పు, ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి చర్యలు ప్రారంభించారని.. అవి మధ్యలోనే ఆగిపోయానని తెలిపారు. త్వరలోనే వాటిని తిరిగి ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని.. సాధారణంగా ఇచ్చే వరద సాయం కంటే ప్రతి ఇంటికి అదనంగా రూ.2 వేలు ఎక్కువ ఇస్తామన్నారు. వరద బాధితులందరికి ఇళ్లు కట్టిస్తామని జగన్ స్పష్టం చేశారు.

## పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

ప్రచారాలు చేస్తొందని పార్థసారథి మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి 20 లక్షల మంది ఉద్యోగం కోసం పరీక్షలు రాసిన సందర్భంగా ఇంతవరకు లేదన్నారు. ఏపీపీఎస్సీలో పనిచేసే వారి కుటుంబ స?భ్యులకు ఉన్నత ర్యాంకులు రాకూడదా అని, అంటే ఐఏఎస్ కుమారుడికి ఐఏఎస్ ఉద్యోగం వస్తే అది కాపీ కొట్టినట్లా అని ప్రశ్నించారు. బలహీన వర్గాల పిల్లలకు ఉద్యోగాలు వస్తే చంద్రబాబు సహించలేకపోతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీపీఎస్సీలో ముఖ్యమైన పనులను ఔట్ సోర్సింగ్ సిబ్బందికి అప్పగించారని, రివర్స్ టెండర్ ద్వారా 274 కోట్ల టెండర్లలో 58 వేల కోట్ల ప్రజాధనాన్ని ఆదా చేశారని వెల్లడించారు. ఒక్క రూపాయి లేకుండా చంద్రబాబు రాష్ట్ర ఖజానాను దోపిడి చేశారని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించేశారని దుయ్యబట్టారు. దానిని గాడిలో పెట్టడానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## విజయవంతంగా రివర్స్ టెండరింగ్

దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం చంద్రబాబు తన హయాంలో మాక్స్ ఇన్‌ఫ్రా కంపెనీకి ఈ పనులు కట్టబెట్టారని, ఇప్పుడు అదే కంపెనీ వాళ్లు 15.7 శాతం తక్కువ ధరకు టెండర్లు వేసి.. ఈ పనులను సొంతం చేసుకున్నారని మంత్రి వివరించారు. ప్రాజెక్టు పనులు అత్యంత పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో జ్యూడిషియల్ ప్రివ్యూ తీసుకువచ్చామని ఆయన తెలిపారు. నవంబర్‌లోపు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. గత చంద్రబాబు సర్కారు ప్రాజెక్టు పనుల్లో కమీషన్లు తీసుకోవడంపై పెట్టిన శ్రద్ధ.. ముంపు బాధితులను ఆదుకోవడంపై చూపించలేదని, బాధితులుకు పరిహారం ఇవ్వలేదని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు 20వేల ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. రూ. 300 కోట్ల పనుల్లో రూ. 60 కోట్లు ఆదా అయిందని, ఈ లెక్కన గత ప్రభుత్వం ఎంత దోపిడీ చేసిందో తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. టెండర్లలో ఎవరైనా పాల్గొనే అవకాశం ఉందని, కానీ ప్రభుత్వానికి కావాల్సిన వారికే టెండర్లు కట్టబెట్టారని చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తప్పుబట్టారు. ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్న నేపథ్యంలో అవినీతిరహితంగా, అత్యంత పాదర్శకంగా పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

గతంలో అడ్డంగా దోచున్నవాళ్లే.. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నేతలపై మంత్రి అనిల్‌కుమార్ మండిపడ్డారు. చంద్రబాబుకు వయసు పైబడుతోందని, ఆయన ఇకనైనా చిల్లర, చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ, ఉద్యోగాల విషయంలోనూ ఆయన చీప్‌గా ఆరోపిస్తున్నారని దుయ్యబట్టారు. 70 ఏళ్ళు వచ్చాయి.. గత 40 ఏళ్లలో ఎన్నో దుర్మాగాలు చేశావు.. ఇప్పటికీనా బుద్ధి మార్చుకో అని బాబుకు సూచించారు. ఇలాగే ప్రవర్తిస్తే.. భవిష్యత్తులో చంద్రబాబు రాజకీయ మనుగడ కూడా కోల్పోతారని హెచ్చరించారు. వేలకోట్ల రూపాయలు ఆదా చేసేందుకు అన్ని నిర్మాణాల్లోనూ రివర్స్ టెండర్లు అమలు చేస్తామని చెప్పారు. దేవుడు తమవైపు ఉన్నాడని, అందుకే రాష్ట్రమంతా వర్షాలతో పచ్చగా ఉందని, ప్రాజెక్టులన్నీ నిండుగా ఉన్నాయని పేర్కొన్నారు.

## మా తదుపరి లక్ష్యం గగన్‌యాన్

కానీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. చంద్రుడి దక్షిణ ధృవంపై శుక్రవారం-శనివారం అర్ధరాత్రి మధ్య రాత్రి సమయం ప్రారంభం కావడంతో విక్రమ్‌తో మళ్లీ సంబంధాలు ఏర్పరుచుకోవాలన్న ఇస్రో ఆశలు అడియాసలయిన విషయం తెలిసిందే. దీని నుంచి వెంటనే తేరుకున్న ఇస్రో ఇకతమ తదుపరి లక్ష్యం గగన్‌యాన్ అని స్పష్టం చేసింది. కాగా సాయుధ బలగాల్లోని టెస్ట్ పైలట్లను వ్యోమగాములుగా పంపాలని ఇస్రో భావిస్తోన్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఇప్పటికే ఎంపిక ప్రక్రియ కూడా చేపట్టింది. ముగ్గురిని ఎంపిక చేసి తొలుత భారత్‌లో, తర్వాత రష్యాలో వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నారు. గగన్‌యాన్ ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపితే.. స్వయంగా మానవులను అంతరిక్షంలోకి పంపిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనుంది. ఈ నేపథ్యంలో ఇస్రో ఈ ప్రయోగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది.

### విక్రమ్ ల్యాండర్ అసాధ్యమేనా..

ఈ నెల 7న చంద్రుడి దక్షిణ ధృవానికి చేరువలో దిగుతూ విక్రమ్ ల్యాండర్ గల్లంతైన సంగతి తెలిసిందే. చంద్రుడి ఉపరితలంపై దిగుతున్న సమయంలో కేవలం 2.1 కిలోమీటర్ల దూరంలో విక్రమ్ ల్యాండర్‌తో సంబంధాలు తెగిపోయాయి. దానితో తిరిగి కమ్యూనికేషన్ పునరుద్ధరించేందుకు ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రయత్నించినప్పటికీ.. అది సఫలం కాలేదు. ఆ ప్రదేశంలో 14 రోజుల పగటి సమయం శనివారం ఉదయంతో ముగిసిపోయింది. చంద్రుడిపై పగటివేళ 130 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలు ఉండగా.. రాత్రి వేళ దాదాపు మైనస్ 200 డిగ్రీలకు అక్కడి ఉష్ణోగ్రతలు పడిపోతాయి. విక్రమ్ ల్యాండర్.. అందులోని రోవర్ ఇంతటి చల్లటి వాతావరణాన్ని తట్టుకోలేవు. ఇక, 14 రోజుల తర్వాత పగటి సమయం మళ్లీ ప్రారంభమయ్యాక.. చంద్రయాన్-2 ఆర్బిటర్ మళ్లీ విక్రమ్ ల్యాండర్ కోసం వెతకనుంది. కానీ, అప్పటికీ విక్రమ్ దొరికే అవకాశాలు తక్కువేనని, మళ్లీ విక్రమ్‌తో కమ్యూనికేషన్ సంబంధాలు ఏర్పరుచుకోవడం అసాధ్యమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## విజయభాను సంపాదకీయం

### కశ్మీర్ మనదే..

ప్రధాని నరేంద్ర మోదీ మహారాష్ట్రలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ కశ్మీర్ గురించి చెప్పిన మాటలు ఆలోచించదగినవిగా ఉన్నాయి. నయా కశ్మీర్ నిర్మించడానికి ఇదే సమయమని, కశ్మీర్ నిర్మాణం కోసం దేశమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మొదట కశ్మీర్ మనదే అనే నినాదం ఉండేది. ఇప్పుడు నయా కశ్మీర్ బనానా హై అనేది కొత్త నినాదం. కశ్మీర్‌లో మళ్ళా స్వర్గాన్ని నిర్మించాలె అన్నారు. కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే 370 అధికరణం రద్దు చేసి దాదాపు నెలన్నర అవుతున్నది. ఈ నెలన్నర రోజుల నుంచి కశ్మీర్‌లో తీవ్ర నిర్బంధం అమలవుతున్నది. ఈ నేపథ్యంలో తాను తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించుకుంటూ దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టడం ప్రధాని మోదీ లక్ష్యంగా కనిపిస్తున్నది. కశ్మీర్ విషయంలో తాను తీసుకున్న నిర్ణయాల పట్ల కశ్మీరీలను మెప్పించడం కన్నా, తాను సాహసోపేతంగా వ్యవహరించానని దేశ ప్రజలకు చెప్పుకోవడానికి ప్రధాని ప్రయత్నిస్తున్నారు. జమ్ము, కశ్మీర్, లడాఖ్‌లను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రయత్నాలు చేస్తామని దేశ ప్రజలకు వాగ్దానం చేశాం. ఈ స్వప్నం సాకారం చేసుకునే దిశగా దేశం కృషి చేస్తున్నది అని మోదీ చెప్పడం గమనార్హం. ఈ నిర్ణయం(370 అధికరణం రద్దు) ఒక ప్రభుత్వ నిర్ణయం కాదు, 1.3 కోట్ల (కశ్మీరీల) భారతీయుల నిర్ణయం అని కూడా ఆయన సమర్థించుకున్నారు. కశ్మీర్‌లో హింసను ప్రేరేపించడానికి సరిహద్దు బయట నుంచి ప్రయత్నాలు సాగుతున్నాయనీ, కానీ ప్రతిపక్షాలు మాత్రం రాజకీయలబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయని కూడా ఆయన నిందించారు. ప్రధాని కశ్మీర్ గురించి ఈ మాటలన్నీ మహారాష్ట్రలో మాట్లాడినవి, దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడినవి. తాను తీసుకున్న నిర్ణయాల గురించి చెబుతున్న ప్రధాని తదనంతర పరిణామాల గురించి మాట్లాడకపోవడం గమనార్హం. కేంద్రం కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని రద్దు చేయడంపైనే కాకుండా, నెలన్నరగా అనుసరిస్తున్న నిర్బంధం, దాని పర్యవసానాలు కూడా ఇప్పు డు చర్చకు వస్తున్నాయి. ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ సహ అనేకమంది రాజకీయ నాయకులు నిర్బంధంలో ఉన్నారు. ఈ నాయకులంతా కశ్మీర్ భారత్‌లో కలిసి ఉండటానికి మద్దతు ఇస్తున్న నేతలు కావడం గమనార్హం. ఇంతకాలం క్షేత్ర స్థాయిలో మతవాద, వేర్పాటువాద నాయకులను ఎదుర్కొన్నది ఈ రాజకీయ నాయకులే. నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ - భారత్ అనుకూల, లౌకిక పార్టీలుగా కశ్మీర్‌లోయలో గుర్తింపు పొందాయి. భారత్‌కు అనుకూలంగా ఉన్నందుకు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు కొన్ని వందల మంది మిలిటెంట్ల దాడుల్లో మరణించారు. వేర్పాటువాదుల దాడులను ఎదుర్కొంటూ ముఫ్తీ కుటుంబం కూడా భారత్‌కు అనుకూలంగా నిలబడ్డది. ఇటీవల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రముఖుడు ఫరూక్ అబ్దుల్లాను ప్రజాభద్రతా చట్టం కింద నిర్బంధించడం జాతీయ రాజకీయాలను పరిశీలిస్తూ ఉండే చాలా మందిని దిగ్భ్రాంతికి గురి చేసింది. జమ్ముకశ్మీర్ పాకిస్థాన్ వైపు వెళ్ళకుండా లౌకికవాద దృక్పథంతో భారత్‌లో విలీనం కావడంలో షేక్ అబ్దుల్లా కీలక పాత్ర పోషించారు. ఆ తరువాత ఆయన కుమారుడు ఫరూక్ అబ్దుల్లా క్లిష్ట పరిస్థితుల్లో భారత్‌కు అండగా ఉన్నారు. 1990 దశకంలో వేర్పాటువాదం ఉచ్ఛస్థాయిలో ఉన్నప్పుడు ఫరూక్ అబ్దుల్లా ప్రదర్శించిన భారత అనుకూలత కశ్మీర్‌లోయలోనే కాదు, అంతర్జాతీయరంగంలో ఎంతో ఉపయోగపడ్డది. అంతర్జాతీయ రంగంలో పాకిస్థాన్ వాదనను తిప్పికొట్టడానికి కశ్మీరీగా ఫరూక్ అబ్దుల్లా దృఢంగా నిలిచారు. 1994లో ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలిలో భారత్ ప్రతికూల పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు ప్రతిపక్ష నేత వాజపేయి నేతృత్వంలోని భారత బృందంలో ఫరూక్ అబ్దుల్లాను కూడా జెనీవాకు పంపారు. మీరు కశ్మీరీ భాషలో మాట్లాడగలరా? ఒక కశ్మీరీగా నేను వాస్తవాలు చెబుతున్నా అంటూ ఫరూక్ అబ్దులా చేసిన వాదన ముందు పాకిస్థాన్ బృందం నిలువలేక పోయింది. కశ్మీర్ తీవ్ర నిర్బంధాన్ని అనుభవించిన రోజులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం చొరవతో సాధారణ పరిస్థితులు నెలకొన్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇట్లా ప్రశాంతత నెలకొల్పడానికి రాజకీయపక్షాలు ఎంతో దోహదపడ్డాయి. భారత్ అనుకూల నాయకులను నిర్బంధించి, వారి పార్టీల ను నిర్వీర్యం చేయడం వల్ల రాజకీయశూన్యం ఏర్పడుతుంది. ఆ శూన్యంలో వేర్పాటువాద, తీవ్రవాదశక్తులు బలపడుతాయి. కశ్మీర్‌లో పోలీసులను కూడా పక్కనపెట్టి మొత్తం సైన్యాన్ని మోహరించారు. కమ్యూనికేషన్ సంబంధాలు తెగిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల నిరసనను చట్టసభల్లో, మీడియాలో, ఇతత్రా వ్యక్తీకరించడానికి రాజకీయపక్షాలు ఉండాలె. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కశ్మీర్ ప్రజలు హర్షిస్తున్నారని మోదీ భావిస్తుంటే, ఆ అభిప్రాయ వ్యక్తీకరణకు కూడా రాజకీయపక్షాలే సాధనాలు. వీధుల్లో రాళ్ళు రువ్వాల్సిన అవసరం లేదన్నారు.

# గ్రేటర్ విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

- 100 రోజుల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా పురోగమనం
- గత ప్రభుత్వ అవినీతి దోపిడీని అరికట్టేందుకే రివర్స్ టెండరింగ్
- విద్యుత్ కొనుగోలులో అక్రమాలు నివారించాం
- మహిళలకు సముచిత స్థానం కల్పించిన వ్యక్తి జగన్

యంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి





విశాఖ సిటీ : దేశంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ప్రతీ ఒక్క వైఎస్ఆర్ సీపీ కుటుంబ సభ్యుడు కృషి చేయాలని యంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. విశాఖ నగర పార్టీ కార్యాలయం వేదికగా ఏర్పాటు చేసిన అన్ని నియోజకవర్గాల కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు, అనబంధ సంఘాల ప్రతినిధుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రానున్న డిసెంబర్ లేదా జనవరి నెలలో నిర్వహించబోవు గ్రేటర్ విశాఖ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని విజయసాయి రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టాక సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు ప్రజలకు చేరువయ్యే విధి విధానాలపట్ల ప్రజలలో సంతృప్తికరమైన భావన కలిగిస్తూ రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాలా పురోగమనంలో సాగిపోతోందని ఆయన అన్నారు. అధికారం చేపట్టాక 100 రోజులలోనే ఇంత అభివృద్ధి చూసిన ప్రజలు రానున్న నాలుగా సంవత్సరాల ఏడు నెలలలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం తదితర అంశాలలో అవినీ తారాస్థాయికి చేరుకుందని, తద్వారా రాష్ట్రం తిరోగమన దిశగా పాలన సాగించారన్నారు. జగన్ ప్రభుత్వంలో రీటెండరింగ్ విధానం ద్వారా వందలాది కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి మిగిలిందని అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ కొనుగోలులో భారీ స్థాయిలో అక్రమాలు జరిపిందని, మన ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోలులో అక్రమాలను నివారించి రోజుకు సుమారు 70 కోట్లు ప్రభుత్వానికి ఆదా చేసే విధంగా సీఎం జగన్ నిర్ణయాలు సంతృప్తినిస్తున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో మహిళా బిల్లు కోసం లోక్‌సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాడితే అన్ని పార్టీలు సహకరించాయని, ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే వ్యతిరేకించి నందువల్లనే మహిళా బిల్లు అమలు కాలేదని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వంలో మహిళా బిల్లు అమలు కాకున్నా రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలతోపాటు నామినేటెడ్ పదవులలోను 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఘతన జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పార్టీ అండదండలెప్పుడూ ఉంటాయని, కార్యకర్తల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఇందులో భాగంగానే ఇటీవల కాలంలో ప్రతిపాదించిన నాలుగు లక్షల ఉద్యోగాలలో, గ్రామ వాలంటీర్ల పోస్టుల భర్తీలో 90 శాతం ఉద్యోగాలు పార్టీ శ్రేణులకే లభించడం ఆనందదాయకమన్నారు. రాబోవు కాలంలో పరిశ్రమల స్థాపన ఉపాధి అవకాశాలలో స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా జగన్ ప్రతిపాదించారని తెలియజేశారు. జివిఎంసి ఎన్నికల్లో ఇప్పుడు ఉన్న వార్డుల సంఖ్య కన్నా 100 వార్డుల వరకూ పెంచే అవకాశాముందన్నారు. పార్టీ విధి విధానాలను, నవరత్నాలు అమలు తీరును, ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కలగలిపి ప్రజలకు విపులంగా వివరించి ప్రజలతో మమేకమవ్వాలన్నారు.

రానున్న రోజుల్లో విశాఖ అభివృద్ధిని చూసి ఓట్లు అడిగేస్థితిలో జగన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం విజయసాయి రెడ్డి సమక్షంలో సీపీఐ పార్టీకి చెందిన దేవరకొండ మార్కండేయులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మాదిరిగానే జివిఎంసి ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ విజయం ఖాయమన్నారు. స్థానిక ఎన్నికల తరువాత పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికీ నామినేటెడ్ పదవుల కేటాయింపు జరుగుతుందన్నారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మోపిదేవి వెంకట రమణ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధిపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉన్నారని, గడచిన తొమ్మిదేళ్లలో వైఎస్ఆర్ కార్యకర్తలు అక్రమ కేసులో ఇబ్బందులు పడ్డారని, పార్టీ కోసం కష్టపడిన వారందరికీ స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా పూర్తి స్థాయి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయ ఉద్యోగాలలో ప్రతిభ ఆధారంగానే ఎంపిక జరగడంతో జగన్ మరో రికార్డును సాధించారన్నారు.



పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకులకు పదవులు లభిస్తాయని, అయిదేండ్లు చేయాల్సిన మేనిఫెస్టోలోని ముఖ్యమైన సంక్షేమ పథకాలు కేవలం రెండు నెలలలోనే అమలు చేయడం సీఎం జగన్ నిబద్ధతకు ఉదాహరణ అని అన్నారు. అనంతరం పార్టీ నాయకులు యంపీ విజయసాయి రెడ్డిని, మంత్రి అవంతిని గజమాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, అనకాపల్లి యంపీ సత్యవతమ్మ, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్‌నాథ్, తిప్పల నాగిరెడ్డి, చెట్టి ఫల్గుణ, విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మళ్ల విజయప్రసాద్, కుంభ రవిబాబు, రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాథం, సనపల చంద్రమౌళి, అధికార ప్రతినిధులు కొయ్య ప్రసాదరెడ్డి, జాన్ వెస్లే, ముస్లిం నాయకుడు ఐహెచ్ ఫరూకీ, మరియు నగర మహిళాధ్యక్షురాలు గరికిన గౌరి, పార్లమెంటరీ మహిళా ఇన్‌ఛార్జి పీలా వెంకట లక్ష్మి, సాగరిక, సాంస్కృతిక విభాగం ఇన్‌ఛార్జి రాధ మరియు పలు అనుబంధ సంఘాల నాయుకులు, వార్డు అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను వెండి పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ గొల్లు.సత్యనారాయణ,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ కొత్త.కొండబాబు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.1,01,116/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాద పధకానికి ప.గో.జిల్లా చిన్న ఒమ్మిరాం గ్రామ కాపురస్తులు సౌజన్య కుమార స్వామి శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.1,01,116/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఆగష్టు 5వ తేదీన అన్నదానం జరిపించవలెనని కోరారు. ఈ సందర్భంగా ఏఈవో ప్రసాద్ దాతలను అభినందించారు.

## ప్రజల వద్దకే ఏషియన్ పెయింట్స్ ఉచిత వైద్య సేవలు



అచ్యుతాపురం : గ్రామాలలో ప్రజల వద్దకే వెళ్ళి ఏషియన్ పెయింట్స్ ఉచిత సంచార వైద్య సేవలను నిర్వహిస్తుంది .శనివారం మండలంలో మల్లవరం గ్రామంలో నిర్వహించిన ఏషియన్ పెయింట్స్ ఉచిత వైద్య శిబిరం లో వైద్యులు కె రామప్రసాద్ ,పార్మాసిస్టులు రవీంద్ర , లావణ్య , స్టాఫ్ నర్స్ సునీత 80 మందికి ఉచితంగా రక్తపరీక్షలు , బిపి ,షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .ఈ కార్యాక్రమంలో జిల్లా వైసిపి అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు , రవీంద్రరాజు ,మాజీ సర్పంచ్ లు చిన్ని సత్తిబాబు ,చిన్ని శ్రీనివాసరావు ,కండి పల్లి శ్రీనివాసరావు ,రావి వెంకట్ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా



అక్కయ్యపాలెం: గ్రేటర్ విశాఖ 35వ వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నగర ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. నగరంలోగల బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గల వైకాపా కార్యాలయంలో యంపీ విజయసాయిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యంపీ విజయసాయి రెడ్డి మాట్లాడుతూ నగర మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి మీరంతా గట్టి కృషి సల్పాలని సూచించారు.

యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ మోనహ్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకం ప్రజలకు ఎంత మేలు చేస్తోందో తెలుసుకుని, రాజన్న రాజ్యం రావాలంటే జగనన్న ముఖ్యమంత్రిగా కొనసాగాలని, వైకాపా పార్టీలో చేరి తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, గాజువాక శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి, విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, చొక్కాకుల వెంకటరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన నాట్య విన్యాసం





మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో నటరాజ్ మ్యూజిక్ & డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైశాఖి నాట్యోత్సవం 12వ ఆలిండియా క్లాసికల్ డ్యాన్స్ ఫెస్టివల్ 2019 ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్లాసికల్ డ్యాన్సర్లు కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విశాఖపట్నం యంపీ ఎంవీవీ సత్యనారాయణ తదితరులు ఫెస్టివల్‌కు హాజరయ్యారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

IN THE HONOURABLE COURT OF THE FAMILY COURT CUM V ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.
EA 68/2017 IN EP 19/2017 IN OP 44/2011

**Between:**
**Smt.Rednam Saroja, W/o. RVN Sai Gurunadh, Hindu, aged 47 years, residing at D.No.10-12-5, Rednam Gardens, Visakhapatnam. ...Petitioner/DHr**
**And:**
**Sri Rednam Raja Venkata Naga Sai Gurunadh, S/o.Late Dharma Rao, Hindu, aged 59 years, residing at D.No.10-12-5/2, Rednam Gardens, Jail Road, Visakhapatnam. ... Respondent/J.Dr**

**To Respondent :**
**1. Sri Rednam Raja Venkata Naga Sai Gurunadh, S/o. late Dharma Rao, Hindu, aged 59 years, residing at D.No.10-12-5/2, Rednam Gardens, Jail Road, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above petition stands posted to **14-10-2019** for the appearance in the above matter. You are required to appear before the Honorable Court on that day by **10.30 AM,** in person or through Counsel, failing which the matter will be decided exparte in your absence.

**V.RAMESH**
**M.VENKATA RAMANA**
**Advocates**
**Visakhapatnam.**
**Cell: 8919724168**

**In the Hon'ble Court of the Principal Junior Civil Judge at Bheemunipatnam**
**O.S.37/2013**

**Between:**
**Maddi Sanyasi Rao & 2 others ...Plaintiffs**
**And**
**Botsa Guruvulu(Died) 7 others ...Defendants**

**D2: Botsa Srinivasa Rao S/o.late Guruvulu, D.No.1-2-75, Akkireddipalem, Near BHPV, Visakhapatnam.**
**D3: Botsa Nagaraju S/o.late Guruvulu, -rest do-**
**D4: Botsa Butchamma W/o.late Guruvulu, -rest do-**
**D5: Botsa Bujjamma D/o.late Guruvulu,(Died) -rest do-**
**D6: Pinninti Appalakonda W/o.Rama Rao -rest do-**
**D7: Botsa Lakshmi D/o.late Guruvulu, -rest do-**
**D8: Lanka Mutchalamma D/o.late Guruvulu, -rest do-**

**NOTICE**

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా Botsa Guruvulu కి మీరు వారసులని, మీపై Maddi Sanyasi & 2 others పై దావాను Specific Performance నిమిత్తం వేసినందున సదరు దావా వాయిదా **తే: 27-09-2019దీన** మీ తాలుకా హాజరు నిమిత్తం వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని **పై తేదీ 27-09-2019న పై కోర్టులో ఉదయం 10.30 గం.లకు** హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షంలో పై కోర్టువారు సదరు దావాను వాదులకు Plaintiffs డిక్రీ ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

**(By Order)**

భీమునిపట్నం
19/09/2019

**M.V.PARVATEESAM**
**వాదుల తరపు న్యాయవాది**
**# 11-30-21, Subash Road,**
**Bheemunipatnam-531 163.**
**9849652677, 229021.**

# 23న పిఎంసి ఎన్నికలు

కోటవురట్ల : పేరెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ(పిఎంసి) ఎన్నికలను సమర్థంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంఇఒ డివిడి.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈనెల 23న ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలను హెచ్‌ఎం నిర్వహిస్తారని, ఎన్నికల నిర్వహణకు కనీసం 50 మంది విద్యార్థులు తల్లిదండ్రులు హాజరు కావలసి ఉంటుందన్నారు. సాధారణ పరిస్థితుల్లో చేతులు ఎత్తడం, నోటితో చెప్పడం ద్వారా ఎన్నిక జరపాలని, అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే సీక్రెట్ ఓటింగ్ నిర్వహించాలన్నారు. తల్లిదండ్రుల్లో ఒకరికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, సంరక్షకుల పిల్లలు వేరే పాఠశాలలో చదివితే అక్కడా పాల్గనవచ్చునని తెలిపారు. ఎన్నిక ప్రక్రియలో పాల్గనే తల్లిదండ్రులు ఏదైనా గుర్తింపు పత్రాన్ని తీసుకు రావలసి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, సంరక్షకుల పిల్లలు పాఠశాలలో చదివితేనే సభ్యునిగా ఎన్నికయ్యే అర్హత ఉంటుందని, అలా కాని వారు ఎంపికైతే హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ తరగతికి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాలని, ముగ్గురిలో ఇద్దరు మహిళలై ఉండాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో 15 మంది, ప్రాథమికోన్నత పాఠశాలలో 24 మంది, ఉన్నత పాఠశాలలో 15 మంది సభ్యులు ఉంటారని, వీరిలో నుంచి చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

# జనవరి 1 నాటికి ప్లాస్టిక్ రహిత మండలంగా చోడవరం

**చోడవరం ఎండివో - దుర్గా శ్యామ్ సుందర్**


సమావేశంలో మాట్లాడుతున్న ఎం.పి.డి.వో దుర్గా శ్యామ్ సుందర్, ఫారెస్ట్ రేంజర్ రామ్ నరేష్

చోడవరం : రాబోయే జనవరి 1 నాటికి చోడవరం మండలాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్థానిక యస్. దుర్గా శ్యామ్ సుందర్ అన్నారు. స్థానిక మండల పరి షత్తు కార్యాలయంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూ లనపై వివిధ గ్రామాలకు చెందిన వాలెంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బర్లంగి, ఆర్క్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.వో మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించి జిల్లాలోనే చోడవరం మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకంపై ఇప్పటికే వర్తక, వాణిజ్య సముదాయాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, అక్టోబరు 2 నుంచి ప్లాస్టిక్ వాడకం దశలవారీగా నిర్మూళన కార్యక్రమం చేపడతున్నామన్నారు. అంతకు ముందు ఫారెస్ట్ అధికారి రామ్ నరేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వస్తాయని, డ్రైనేజీలు పూడుకుపోవడంతో పారిశుద్ధ్య పనులకు ఇబ్బందులు, మూగ జీవాలు రోగాల బారిన పడుతున్నాయన్నారు. భూతాపం పెరిగి వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత చోడవరంకు ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఆర్క్ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించేందుకు ప్లాస్టిక్ రహిత సమాజం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు


గురజాడ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు, విద్యార్థులు

నర్సీపట్నం : మహకవి గురజాడ అప్పారావు 157వ జయంతిని ఐద్వా అద్వర్యంలో వేములపూడి బాలికల పాఠశాల, నర్సీపట్నం ఏఎం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి ఐద్వా జిల్లా నాయకులు కెవి.సూర్యప్రభ, ఉపాధ్యక్షులు ఎల్.గౌరి సూర్యప్రభ, ఉపాధ్యక్షులు ఎల్. గౌరి, ఎబిఎం కళాశాల తెలుగు అద్యాపకులు వేదుల సింహచలం, పి.సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు వేదుల సింహచలం మాట్లాడుతూ గురజాడ అప్పారావు తెలుగు కథకు, నాటకానికి, కవిత్వానికి ప్రజల భాషను, ప్రయో జనాన్ని అద్దిన మహకవి అన్నారు. ముఖ్యంగా మహి ళలు పై జరుగు దురాచారులపై, మూడ విశ్వాసాలపై కన్యాశుల్కం, దిద్దు బాటు, దేవుళ్ళారా మీ పేరేమిటి, మతము వితము వంటి నాటకాలు, కథలు, కావ్యాలు రాసి ప్రజలను చైతన్యం చేశారన్నారు. విద్యార్థులు గురజాడ అప్పారావు చైత్యాన్ని అందిపుచ్చుకోవాలి అన్నారు. ఐద్వా నాయకులు సూర్యప్రభ, గౌరిలు మాట్లాడారు. ఈ కార్యక్రమలో సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి అడిగర్ల రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ముత్తంశెట్టి శ్రీనివాస్ దంపతులు



సింహాచలం : సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని శనివారం నాడు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీ సమేతంగా దర్శించుకున్నారు. సింహగిరి చేరుకున్న మంత్రి కుటుంబ సభ్యులకు దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎం.వెంకటేస్వరరావు ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట 72వ వార్డు వైకాపా అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, నడింపల్లి ఆంజనేయ రాజు గంట్ల కిరణ్, ఎర్ర వరంబాబు, కర్రి సత్తిబాబు, దాసరి కనకరాజు, రచ్చ ఆనంద్ వర్మ కిషోర్ రెడ్డి మంథా కళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయనవెంట ఉన్నారు.

# యువతీ యువకులకు గురజాడ అప్పారావు స్ఫూర్తిదాయకం కావాలి

**అనంతగిరి ఎస్సై సుధాకర్**



అనంతగిరి : గురజాడ అప్పారావు 157 జయంతి వేడుకలు సందర్భంగా గిరిజన మహిళ సంఘం ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు శనివారం ప్రభుత్వ అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో అనంతగిరి. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం కల్పించిన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు నేడు మహిళలపై అత్యాచారాలు దాడులు పెరిగి పోతుండడం బాధాకరమని సమాజంలో జరుగుతున్న దాడులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉత్తమ విద్యార్ధి విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్య క్రమంలో అనంతగిరి మాజీ ఎంపీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు మహిళా సంఘం నాయ కులు కాసులమ్మ మహాదేవి, కళావతి, శ్రావణి, సుమిత్ర, రమణమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కాశీ పట్టణంలో భారీ వర్షం

అనంతగిరి : కాశీ పట్టణంలో చెరువును తలపిస్తున్న రహదారి మండలం మండలంలో గల కాశీ పట్నం గ్రామంలో శనివారం భారీ వర్షం కురిసింది శనివారం సాయంత్రం సమయంలో వాతావరణ మంతా మేఘావృతమై ఎడతెరిపి లేకుండా సుమారు గంటకు పైగా భారీ వర్షం కురిసింది. శనివారం సాయంత్రం సమయంలో రహదారులు జలమయమయ్యాయి ముఖ్యంగా ఘాట్ రోడ్డుపై నీరు నిలువ ఉండే విధముగా తయ్యారైంది ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అలాగే పలు గ్రామాలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి కాశీపట్నం తో పాటు శివలిగపురం, కొత్తూరు, తదితర గ్రామాలలో భారీ వర్షం కురిసింది.

# ఈ నెల 25వ తేదీన భాజపా బూత్ కమిటీల నియామకం

అనంతగిరి : మండలంలో ఈ నెల 25వ తేదీన భాజపా బూత్ కమిటీల నియామకం, చేస్తున్నట్లుగా ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వంతల రామచందర్ అన్నారు అనంతగిరిలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని గ్రామ గ్రామానికి తీసుకు వెళ్లే విధంగా క ృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మన్యంలో భారతీయ జనతా పార్టీలకు ధీటుగా నిలబడుతుందని ఆయన తెలిపారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యంలో పలు రకాల శిక్షణ

అనంతగిరి : అనంతగిరి మండలం లో గల పలు గ్రామాలలో నిరుద్యోగ యువతీ యువకులకు వ ృత్తి నైపుణ్యం లో భాగంగా పలు రకాల శిక్షణ ఇచ్చినట్లుగా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి వీరభద్ర రావు అన్నారు ముఖ్యంగా బొర్రా పంచాయతీ పరిధిలో గల యువతకు డ్రైవింగ్ కుట్లు-అల్లికలు మార్కెటింగ్ కార్పెంటర్ వంటి పనుల పై గత కొద్ది నెలలుగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు పలువురు డ్రైవింగ్ నేర్పించడంలో పాటు లైసెన్సులు మంజూరు చేయించినట్లు తెలిపారు వీరందరికీ బుర్ర పంచాయతీ. డెక్కాపురం గ్రామంలో శనివారం పత్రాలను పంపిణీ చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రామచంద్ర రావు చేతులమీదుగా అందించగా ఆయన తెలిపారు శిక్షణ ముగిసిన ప్రతి ఒక్కరు కూడా ఆదాయం పెంచుకునే విధంగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బుద్రాజు, నాగమణి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ డే లో కె.కె.రాజు


**విశాఖపట్నం : బీచ్ రోడ్డులో శనివారం జరిగిన ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ డే కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి మంత్రివర్యులు, యం.పి లు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో కలిసి కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.**

# విజయ దశమి సందర్భంగా రాట వేస్తున్న మహిళలు



నాతవరం : మండలంలో వై.బి.అగ్రహారం గ్రామంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని శనివారం మహిళలందరూ కలిసి వేప చెట్టు రాట ఏర్పాటు చేశారు. ప్రతీ సంవత్సరం విజయ దశమి పండుగ నవ రాత్రుల సందర్భంగా ప్రతీ రోజు మహిళలందరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మహిళలు నూతి రామలక్ష్మి పాల్గొన్నారు.

# కన్నూరు యువసేన ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

**- కన్నూరు దంపతలుచే ప్రారంభం - అన్నసమారాధనకు విశేషస్పందన**





పరవాడ :పరవాడమండలము తాణాంగ్రామంలో శ్రీ శ్రీ వరసిద్ది వినాయక మహోత్సవాల సందర్భంగా 19 రోజు4 వార్డు లో శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద కన్నూరు యువసేన అద్వర్యంలో బారీఅన్నసమారాదనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి మాజీ మార్కెట్ కమిటివైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, తాణాం మాజీఎంపిటిసి సభ్యులు కన్నూరుదేవి హజరైన్నారు. ముందుగా వినాయకున్ని కన్నూరుదంపతలు దర్శించుకున్నారు. అనంతరము మద్యహ్నాం ఏర్పాటుచేసిన అన్న సమారాధనను కన్నూరుదంపతలు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ అన్నసమారాదనకు ప్రజలు వద్దనుండి విశేష స్పందన లభించింది. గ్రామంలో ప్రజలు అందరూ ఈఅన్న సమారాదనలో పోల్గొనీ స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రము పలు సంస్కృతి కార్యక్రమాలుతో వినాయకున్ని ఊరేగింపు అతివైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రొంగల అప్పారావు (ఎల్ ఐసి) ,రొంగల గోపాలకృష్ణ, వర్రి పరదేశి నాయుడు, మంత్రి గిరి ప్రసాద్,యెదురు రాజేష్,గోరుపుటి నాయుడు (4 వార్డు మెంబర్),వర్రి హేమలత (12 వార్డు మెంబర్) రొంగల సన్యాసిరావు (7వవార్డు మెంబర్), మాసవరపు గంగయ్య (1వవార్డు మెంబర్), చీపురుపల్లి అప్పారావు (3వవార్డు మెంబర్) తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 2న ప్రజ్వల్ డెంటల్ క్లినిక్ మెగా రక్తదాన శిబిరం



విశాఖపట్నం : మహాత్మాగాంధీ 150 వ జన్మదినం సందర్భంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున తగరపువలస ప్రజ్వల్ డెంటల్ క్లినిక్ నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ ప్రవీణ తెలిపారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ ను స్ఫూర్తి ఫౌండేషన్, ఫౌండర్ వాసుపల్లి జానకి రావు, వికేర్ యు ట్రస్ట్ సభ్యులు వేంపాడ శ్రీనివాస్ రెడ్డి ,అమ్మ చారిటబుల్ ట్రస్ట్ కదిరి జగన్నాథం అడ్వకేట్ ఉమ్మడిశెట్టి సునీల్ రాజేటి బసవ కృష్ణమూర్తి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలకు హాసిని ఎస్టేట్స్ మరియు మణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ వారి సహకారంతో మెడికల్ క్యాంప్, డెంటల్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేస్తూ, రక్తదాన శిబిరానికి యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరం లో పాలు పంచుకోవాలని కోరుతూ, ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రజలందరూ ఉపయోగించుకొని అందరు ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఏయూ అంతర కళాశాలల పోటీలలో సమత కళాశాల విజయభేరి




విశాఖపట్నం : ఇటీవల జరిగినటువంటి ఏయూ అంతర కళా శాలల పోటీలలో సమతా కళాశాల విజయభేరీ మోగించింది. ఇందులో భాగంగా ఆంధ్ర యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ గ్రౌండ్లో లో జరిగినటు వంటి అంతర కళాశాలల కబడ్డీ పోటీలు సమత కళాశాల మొదటి బహు మతిని కైవసం చేసు కుంది. అలాగే 17/09/2019 జరిగినటు వంటి వాలీబాల్ పోటీలలో తృతీయ స్థానం కైవసం చేసుకుంది మరియు 2019-20 గాను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కబడ్డీ టీం గాను దుర్గా, రాజేశ్వరి, ఝాన్సీ అను సమతా క్రీడాకారులు ఎంపిక కావడం జరిగింది. అలాగే ఏయూ వాలీబాల్ టీం లో శోభారాణి మరియు లక్ష్మి అను క్రీడాకారుడు ఎంపికవ్వడం జరిగింది. అందుకుగాను సమతా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ .విజయ రవీంద్ర గారు కబడ్డీ మరియు వాలీబాల్ టీమ్లను అభినందించడం జరిగింది. మరియు ఆంధ్ర యూని వర్సిటీ కబడ్డీ మరియు వాలీబాల్ టీంకి ఎంపికైన విద్యార్థులను రాబోయే పోటీలలో మంచి నైపుణ్యం కనపరచాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు మరియు ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.రాజేష్కుమార్ అధ్యాపకులు అధ్యాప కేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో ఆటలు తగదు : మాజీమంత్రి కిడారి

అనంతగిరి : ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సచివాలయ ఉద్యోగాలు నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడి నట్లుగా ఉందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్న అన్నారు అట్టహాసంగా ఉద్యోగాల కల్పనకు కు కు నోటిఫికేషన్ విడుదల చేసి ప్రశ్నాపత్రాన్ని లీక్ చేశారని ఏ ఆయన ఆరోపించారు శనివారం ఓ పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వం తీరుపై ఆయన విరుచుకుపడ్డారు నిరుద్యోగులకు ఏదో ఊరట ఇస్తున్నట్లుగా ఉద్యోగాల ప్రకటన ఇచ్చి ఇప్పుడు చాపకింద నీరులా వారికి నచ్చిన వారికి ప్రశ్నపత్రాన్ని ముందే దీని వలన అర్హులకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు జగన్మోహన్ రెడ్డి ఇ వంద రోజుల పాలన అవినీతి అడ్డాస్ గా మారిందని ఆరోపించారు. ఉద్యోగాల కల్పన పేరిట జగన్ ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగులు మంత్రులు ఎమ్మెల్యేలు చేసుకుంటున్నారని చెప్పారు గతంలో చేపట్టిన వాలంటీర్ల ఇదే విధముగా అనర్హులకు ఇచ్చి సొమ్ము చేసుకున్నారని ఇప్పుడు తాజాగా సచివాలయం పరీక్షలు ప్రశ్నాపత్రం లీక్ చేసి ఇ తమ అనుయాయులకు ఇచ్చి సొము చేసుకున్నారని ఇది నీచమైన చర్య అని ఆయన ఆరోపించారు గతంలో రాజశేఖరరెడ్డి హయాంలో ఏపీపీఎస్సీ ఎస్సిఎస్సి దళారులకు అడ్డాగామార్చారని ఇప్పుడు జగన్ కూడా ఇదే విధంగా తండ్రి బాటలోనే వెళ్తున్నారని ఆయన అన్నారు 19 లక్షలు మంది యువతీ యువకులు వేల రూపాయలు ఖర్చు చేసి ఇ శిక్షణ పొంది పరీక్షలు రాస్తే అడ్డదారిన పత్రాలు లీక్ చేసి ఇ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని తెలిపారు ఇటువంటి చర్యలను మానుకోవాలని ఆయన అన్నారు.

## మంత్రి ముత్తంశెట్టి, ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ముఖ్య అతిధులుగా

## పెట్రోల్ బంక్ ప్రారంభం



సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహాచలం పాత గోశాల జంక్షన్లో సింహాచలం దేవస్థానం నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంక్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మరియు పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ముఖ్య అతిధులుగా హాజరై పెట్రోల్ బంక్ ను శనివారం నాడు ప్రారంభంచారు ముందుగా మంత్రి ఎమ్మెల్యే దేవస్థానం ఈ ఓ ఎం వెంకటేశ్వర రావు దేవుని చిత్ర పటాలకి పూజలు చేసి అనంతరం బంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్య క్రమంలో 72వ వార్డు వైకాపా అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, నడింపల్లి ఆంజనేయ రాజు గంట్ల కిరణ్, ఎర్ర వరంబాబు, కర్రి సత్తిబాబు, దాసరి కనకరాజు, రచ్చ ఆనంద్ వర్మ కిషోర్ రెడ్డి మంథా కళిబాబు నాయకులు అయనవెంట ఉన్నారుపెందుర్తి వైసీపీ నాయకులు చిప్పల చందు దాసరి కనక రాజు ఇతర నాయకులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగుండాలి : కుంజశ్రీను



అరకులోయ : అరకులోయ మండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులతో జరిగిన సమావేశంలో ప్రతీ ఒక్క విద్యార్థి మన గిరిజన చట్టాలు గురించి తెలుసుకోవలసి అవసరం ఎంతైనా ఉందని ఆదివాసీ రాష్ట్ర సంక్షేమ పరిషత్ నాయకులు కుంజ శ్రీను అన్నారు. ఆయన ఈ సంధర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క విధ్యార్ధి ఉన్నత చదువుల్లో రాణిస్తు, రాజ్యంగ చట్టాలపై తప్పక అవగాహన కలిగుండాలి. షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న చట్టాలు 1/70 ఏక్ట్,పిసా,అటవీ హక్కులు ఎస్/ఎస్.టి అట్రాసిటీలపై తెల్సుకోవడం చాల ముఖ్యం అన్నారు. అలాగే మన చట్టాలను కాలరాస్తున్న వారిని మన ప్రాంతాల నుండి తరిమి కొట్టాలి అన్నారు.

అలాగే మన గిరిజన విద్యార్థులు ఐ.ఏ.ఎస్ ఐ.పీ.ఎస్ గ్రూప్.1,2 వంటి ఉన్నత స్థానాలకు వెళ్లి మన మన్యంలో విద్యార్థులు ఎదాగాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పీ జిల్లా అద్యక్షుడు వంతల.నాగేశ్వరరావు పుష్ప, సన్యాసి నాయుడు, ప్రసన్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ రైతు భరోసా పధకానికి అర్హులైన జాబితా కోసం గ్రామ సభలు

### సబ్బవరం వ్యవసాయాధికారి పి.సత్యనారాయణ



సబ్బవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ రైతు భరోసా పధకానికి అర్హులైన రైతుల జాబితా కోసం గ్రామ సభలు నిర్వహించడం జరగుతుందని సబ్బవరం మండలం వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ అన్నారు.

మండలంలోని అంతకాపల్లి ఇరువాడ ఎల్లుప్పి, బొదివలస గ్రామాల్లో వైఎస్సార్ రైతు భరోసా గ్రామ సదస్సులు శనివారం నిర్వహించారు. అంతకాపల్లి గ్రామంలో నిర్వహించిన సదస్సులో మండలం వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ భూ యజమాని దారులు విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా భూమి కల్గిన ప్రతి రైతు భరోసాకు అర్హులని అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా పధకంలో అర్హులైన రైతులను చేర్చడానికి రెవెన్యూ, వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. కేవలం సొంత భూములున్న రైతులకే కాక ఇతరుల పొలాన్ని కౌలుకు తీసుకుని పంటలు పండించే రైతులు కూడా ఈ పధకానికి అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు మాజీ ఉప సర్పంచ్‌గొర్లి అప్పారావు, మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాల నాయుడు, లాలం ముత్యాలనాయుడు, గొర్లి ఎర్రినాయుడు, బొకం శ్రీనువాసరావు, గొర్లి ఉదయభాస్కరరావు, చిటిమిరెడ్డి గౌరీశంకర్, వీఆర్వో పి.వి.ఎస్.ఎన్ మూర్తి, ఏసిఓ శ్యామల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మంచి మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే :ఎస్పి



యానాం : సమాజంలో విద్యార్థులను విద్యాబుద్ధులు నేర్పించి మంచి మార్గంలో నడిపించేది ఉపాధ్యాయులే నని యానాం ఎస్పి డాక్టర్ రచనా సింగ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఎస్పీ కార్యా లయంలో యానాం కళాశాలల ,పాఠశాలల అధ్యాపకులకు సమావేశం ఏర్పాటు చేశారు.

## రైతు పేమెంట్లు సకాలంలో అందేలా చూడాలి

### గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎండీని కోరిన ఉత్తరాంధ్రా చర్చా వేదిక నాయకులు

చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు సకాలంలో చెరకు పేమెంట్లు అందేలా చూడాలని ఉత్తరాంధ్రా చర్చా వేధిక నాయ కులు ఫ్యాక్టరీ ఎం.డి, వి.సన్యాసినాయుడును కోరారు. షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి.గా బాధ్యతలు స్వీకరించిన ఎం.డి.ని శనివారం మర్యాదపూర్వకంగా కలసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీని నమ్ముకుని వేలాది రైతు కుటుంబాలు ఉన్నాయ్ని, ప్రస్తుతం చెరకు రైతు పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని, మహాజన సభకు ముందుగానే బకాయిలు చెల్లించేలా చూడాలని, అలాగే చనిపోయిన రైతు కుటుంబాలకు ఇన్సూరెన్సు తక్షణం అందేలా చేడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొణతాల ప్రధాన అనుచరులు పి.వి.జి. కుమార్, అడపా నరసింహా మూర్తి, వి.మాలినాయుడు, అంభేరుపురం నాయకులు తనకళ్ళ జగన్, తాతం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాక్టరీ ఎం.డి.కి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉత్తరాంధ్రా చర్చావేదిక నాయకులు

## రచనలతో సమాజాన్ని తట్టి లేపిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ



యోగా చేస్తున్న విద్యార్థులు

మాకవరపాలెం : తన రచనల ద్వారా సంఘమును ఉద్ధరించిన గొప్ప వ్యక్తి గురజాడ అప్పారావు అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శేషగిరిరావు అన్నారు. గురజాడ 157వ జయంతిని పాఠశాలలో జరిపి విద్యార్థులతో మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదని, దేశమంటే మనుషులని చాటి చెప్పిన గొప్ప విద్యావేత్త అని అన్నారు. గురజాడ అప్పారావు విశాఖజిల్లా యలమంచిలి మండలం రాయవరంలో జన్మించారని, విద్యారంగ సంస్కరణకు వికాసానికి విద్యార్థుల మానసిక ఎదుగుదలకు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని చాటి చెప్పిన నిబద్ధత గల అధ్యాపకుడు గురజాడ అప్పారావు అన్నారు. పాడి పంటలు పొంగి పొర్లే దారిలో నువ్వు పాటుపడవోయ్ అని వ్యవసాయ, ఆంధ్రప్రదేశ్‌కు ఎంత ముఖ్యమో చాటి చెప్పిన గొప్ప వ్యక్తి గురజాడ అప్పారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.లక్ష్మణరావు, బి.ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరుద్యోగులకు ధ్రువ పత్రాల పంపిణీ చేస్తున్న

## సమిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు




నిరుద్యోగులకు ధ్రువ పత్రాల పంపిణీ చేస్తున్న సమిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

అనంతగిరి : మండలంలో గల పలు గ్రామాలలో నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యం లో భాగంగా పలు రకాల శిక్షణ ఇచ్చినట్లుగా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి వీరభద్ర రావు అన్నారు ముఖ్యంగా బొర్రా పంచాయతీ పరిధిలో గల యువతకు డ్రైవింగ్ కుట్లు-అల్లికలు మార్కెటింగ్ కార్పెంటర్ వంటి పనుల పై గత కొద్ది నెలలుగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు పలువురు డ్రైవింగ్ నేర్పించడంలో పాటు లైసెన్సులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వీరందరికీ బుర్ర పంచాయతీ. డెక్కాపురం గ్రామంలో శనివారం పత్రాలను పంపిణీ చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రామచంద్ర రావు చేతుల మీదుగా అందించగా ఆయన తెలిపారు.

శిక్షణ ముగిసిన ప్రతి ఒక్కరు కూడా ఆదాయం పెంచుకునే విధంగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బుద్రాజు, నాగమణి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారంలో

## అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : నిమ్మకాయల చినరాజప్ప



పెద్దాపురం : ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడిఓ రమణారెడ్డి అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ్యులు రాజప్ప పాల్గొని మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ను,ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడంలో ను అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన భాద్యత ఉందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ కు సంబంధించిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అన్నారు.గత మూడు నెలలుగా గ్రామాల్లో కరెంటు సమస్యతో ప్రజలు ఇబ్బంది పడు తున్నారని, దీనిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. పంచాయతీ సెక్రటరీలు సమస్యలు గుర్తించి వారి విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కొంత మంది సెక్రటరీలు మూడు రోజులకొకసారి గ్రామా లకు వెళ్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని, ఇది సరియైన పద్ధతి కాదని ఇకపై రాబోయే రోజుల్లో మండల ప్రజా పరిషత్, తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేస్తానని తెలిపారు. గ్రామాలు ప్రశాంతమైన వాతావరణంలో ఉంచడానికి అధికారులు కృషి చేయాలని అన్నారు.గ్రామ వాలంటీర్లకు మార్గదర్శకాలు ఇవ్వవలసిన బాధ్యత సంబం ధిత అధికారులపై ఉందని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం విషయంలో పంచాయతీ సిబ్బంది జాగ్రత్తతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో రోజురోజుకూ డెంగ్యూ జ్వరాల బాధితులు పెరుగుతున్నారని,దీనిని అరికట్టేందుకు గ్రామాల్లో డెంగ్యూపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో గ్రామ సర్పంచులు లేని కారణంగా అభివృద్ధి విషయంలో అధికారులదే బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల ఆమోదం ప్రకారం చేపట్టాలని తెలిపారు. మూడు నెలలకొకసారి మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం రెవెన్యూ,మండలప్రజాపరిషత్,కార్మికశాఖ,ఐసిడిఎస్, విద్యుత్, అగ్రికల్చర్,ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, విద్య, పంచాయతీ రాజ్, హౌసింగ్, తదితర శాఖల ప్రగతిని ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పద్మావతి, మండల స్థాయి అధికారులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల నిర్వహణపై కార్యశాల



విశాఖపట్నం : లాసన్స్ బే కాలనీ లోని భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో శనివారం విశాఖ నగర పరిధి లోని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం, విశాఖపట్నం ఉత్తర నియోజక వర్గం, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం, భీమిలి నియోజక వర్గం, గాజువాక నియోజకవర్గాల సంస్థాగత ఎన్నికల నిర్వహణ గురించి కార్యశాల జరిగింది. ఈ కార్యశాలలో శక్తి కేంద్రాల ఆధారంగా సెప్టెంబర్ 11 నుండి జరుగుతున్న పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటుపై సమీక్ష, పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు, పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణ తదితర విషయాలపై కార్యకర్తలకు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షులు నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, నగర మాజీ అధ్యక్షులు నారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్‌రెడ్డి, నగర ప్రధాన కార్యదర్సులు వి.రవీంద్ర, కేశవకాంత్, జీ.దామోదర్ యాదవ్, దీజీవీ జాతీయ కార్యవర్గ సభ్యులు సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయుడు, డివిజన్ అధ్యక్షులు, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌లు, సహా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌లు, ఎన్నికల పర్యవేక్షకులు హాజరయ్యారు.

## అక్టోబర్ 2న రక్తదాన శిబిరం

భీమునిపట్నం: గాంధీ జయంతి సందర్భంగా ప్రజ్వల్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్యశిబిరం నిర్వహించనున్నట్లు హాసిని ఎస్టేట్స్ కన్ స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.వి.ఎస్. వర్మ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం తగరపువలస అంబేద్కర్ విగ్రహంవద్ద ఉన్న మణికంఠ స్వీట్ షాపు మేడపైన ఉచిత రక్తదాన శిబిరం, ఉచిత ఇ.ఎన్.టి,దంత,వైద్య శిబిరం అక్టోబర్ 2న ఉదయం 9నుంచి 2గం॥ల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్త దానం చేసిన వారికి హాసిని ఎస్టేట్స్ కన్ స్ట్రక్షన్ వారిచే టీ షర్టులు ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన పోస్టల్ ను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు సంస్థ ఇన్ చార్జ్ శ్రీనివాస్ రెడ్డి,, బసవ కృష్ణ మూర్తి, లాయర్ సునీల్, కదిరి.జగన్నాదం, తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం అందజేత

భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ నాలుగు కార్మిక సంఘాలు నాయకులు మంత్రి వర్యులు అవంతి శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు. జ్యూట్ మిల్ లో బోనస్ ఇచ్చే కార్యక్రమంలో కొంతమంది కార్మికులకు లిస్ట్ లో పేర్లు లేకపోవడం జరిగింది .కాబట్టి పూర్తి రికార్డులు యజమాని పట్టుకు రావాలని,అలాగే జ్యూట్ మిల్ ఆఫీస్ స్టాఫ్ లోకల్ వాల్లని నియమించాలని,మారుపేర్లు ఉన్నవాళ్లకు సెల్ఫ్ చెక్ లు మినిస్టర్ ద్వారా అందించాలని.ఈ బోనస్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు రోజూ అప్లికేషన్స్ తీసుకోవాలని మంత్రిస్పందించి యజమాని బజారియ తో మాట్లాడారు. రేపటి లోగా రికార్డులు పట్టుకురావలని అగ్రిమెంట్ లో ఉన్న అంశాలు అన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కాబట్టి ఇంకో రెండు మూడు రోజుల్లో మిగతా అప్లికేషనలు తీసుకుంటారని కార్మిక సంఘాలు నాయకులు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జీరు వెంకటరెడ్డి,చిల్ల వెంకటరమణ, సరగడ సూరిబాబు,అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, సరగడ ఈశ్వరరావు, ఎల్లపు సత్యారావు,కొల్లి ఏర్రయ్య రెడ్డి, సాడి అచ్చరావు, సాడి రాము, నాలుగు కార్మిక సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఉండే ప్రతిభను కనపరచాలి

భీమునిపట్నం: విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కల్గించి వారిలో దాగి ఉన్న వివిధ రకాల సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసి మెరుగు పరచి ఉత్పాదకత రూపంలో ప్రదర్శించేందుకు ప్రతీ నెల మొదటి మూడవ శనివారంలలో సృజన శనివారం సందడి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాయిప్పాలెం జీ వీ ఎం సి ప్రాదమిక పాటసాల హెచ్ ఎం రెడ్డిపల్లి. అప్పలరాజు అన్నారు.రోజు వారి పాఠ్య బోధనలు కాకుండా ఈ కార్యక్రమం లో కద పాట అబినయం బొమ్మలు గీయడం, బొమ్మలు వేయడం మొదలు అయిన అంశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎం.ఇ.ఓ. కె. ఎ. బాలమణి మాట్లాడుతూ విద్యార్థులకు సృజన అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారని,ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సమాచారాన్ని సంబందిత అదికారులకు పంపిస్తామని తెలియజేశారు.

## సముద్రతీరంను పరిశుభ్రంగా ఉంచుదాం



కాకినాడ రూరల్: అంతర్జాతీయ కోస్తా పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ సిబ్బంది స్థానిక సూర్యారావుపేట ఎన్ టి అర్ బీచ్‌లో సముద్ర తీరప్రాంతన్ని శుభ్రం చేసారు. ఈ సందర్భంగా కోరమాండల్ యూనిట్ హెడ్ఎస్.రవికిరణ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సముద్రం తీరం పట్ల బాధ్యత వహించాలని,బీచ్ పరిసరాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్లాస్టిక్ విపరీతంగా వాడటంవల్ల భవిష్యత్తులో సముద్రంలో జీవ సమతుల్యత దెబ్బతింటున్నదని దీనివలన పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.కావున ప్రతీఒక్కరు తీర పరిరక్షణ ఒక బాధ్యతగా గుర్తెరగాలన్నారు.ఈ సందర్భంగా కోరమండల్ సిబ్బంది మరియు కాంట్రాక్టు వర్కర్లుచే ప్రతిజ్ఞ చేయించారు. సూర్యారావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కోరమండల్ పద్మనాభం, యూనియన్ సభ్యులు రాజు, సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విద్యార్థి రమ్యశ్రీకి ప్రశంసలు



కాకినాడ: రాజీవ్ గాంధీ న్యాయకళాశాల విద్యార్థిని సీరపు రాజ్యరమ్య శ్రీని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పాదిలి వెంకట త్రినాధ్ ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాలు - మహిళా రక్షణ అన్న అంశంపై జిల్లా స్థాయిలో జరిగిన ప్రత్యేక సదస్సులో 3/5 బి.ఎ. బిఎల్ విద్యార్థిని రాజ్య రమ్యశ్రీ పాల్గొని .....చిన్న వయసులో జరిగే వివాహాల వల్ల వచ్చే అనర్థాలు,చట్టపరమైన అంశాలపై చక్కగా వివరించిందన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డిఎస్పీ సరిత రమ్యశ్రీని అభినందిస్తూ ప్రశంసలు కురిపించడం....కళాశాలకు పేరు తెచ్చిందన్నారు. గతంలో కూడా రమ్యశ్రీ పలు సెమినార్లలో పాల్గొని ఉన్నత అధికారుల ప్రశంసలు పొందారన్నారు. సమాచారహక్కు చట్టం ,వినియోగదారుల రక్షణ చట్టం అమలు అంశాలపై కూడా రమ్యశ్రీ ఉపన్యాసంపై వినియోగదారుల న్యాయ స్థానం న్యాయమూర్తి....రాధాకృష్ణ ప్రశంసలు రమ్యశ్రీకి దక్కాయన్నారు. రమ్యశ్రీని అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ డా. పాదిలి వెంకట త్రినాధ్, వైస్ ప్రిన్సిపాల్ డా.బాసర శ్రీనివాసరావు, న్యాయ ఉపన్యాసకులు తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ సముద్ర తీర ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమం



భీమునిపట్నం: జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ సముద్ర తీర శుభ్రతా కార్యక్రమంలో భాగంగా భీమిలీ బీచ్ లో పరి శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డీసీపీ రంగారెడ్డి జోన్ పరిధిలో గల నార్త్ సబ్ డివిజన్ కు సంబంధించిన 21 కాలేజ్ లు,స్కూల్ కు సంబంధించిన సుమారు మూడు వేల మంది విద్యార్థులతోను, 200 మంది పోలీస్ సిబ్బందితో 50 మంది గజ ఈతగాళ్లతో ఉదయం 9.30 నిముషాలు నుండి 11 గంటల వరకు భీమిలీ తీర ప్రాంతంలో గల చెత్తను ఏరివేసి శుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విశాఖజిల్లా లో గల కోస్టల్ ఏరియా ఆర్ కె బీచ్, ఋషికొండ బీచ్, కళింగ ఏరియా, భీమిలీ బీచ్ లలో జరుగుతున్నట్లు తెలిపారు. భీమిలీ తీర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమంలో ఏసీపీ రవిశంకర్ రెడ్డి, భీమిలీ సి.ఐ. జి.శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఎంఎంఎస్ శిక్షణా శిభిరం

భీమునిపట్నం: స్థానిక మున్సిపల్ హైస్కూల్లో ఉపాధ్యాయులుచే ఉచిత ఎం ఎం ఎస్ శిక్షణా శిబిరాన్ని స్కూల్ హెచ్ఎం సిహెచ్ సింహాచలం శనివారం ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వచ్ఛంద ఉపాధ్యా యులు గుర్రాల పండరినాథ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు ఈ పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం అవడానికి ఈ శిక్షణ శిబిరం ఏర్పాటుకు తమ వంతు సాయం చేసిన హెచ్ ఎం సింహాచలం కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్‌ను మున్సిపల్ పాఠశాల ల ఉపాధ్యాయుల విరాళంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజాత కుమారి, ఏ శ్రీనివాసరావు అమర్నాథ్ ,వెంకట్రావు రామకృష్ణ శ్రీను పాల్గొన్నారు.




## హర్షకుమార్ మాట తీరు మార్చుకో

### పడవ ప్రమాదాన్ని రాజకీయం చేయడం సిగ్గు చేటు : మాజీ ఎంపీ పండుల రవీంద్రబాబు

కాకినాడ: హర్ష కుమార్ బోటు ప్రమాద బాధితుల కుటుంబాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అమలాపురం మాజీ ఎంపీ పండుల రవీంద్రబాబు పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేశారు. కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పండుల రవీంద్ర బాబు మాట్లాడుతూ రాజకీయ మనుగడ కోసమే బాధ్యతారహితంగా ఇష్టం వచ్చినట్లు హర్షకుమార్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, బోటు ప్రమాదంలో 77 మంది చనిపోతే దానిని 93 మందిగా చిత్రీకరించిన హర్షకుమార్ ఆధారాలను చూపించాలన్నారు. బోటు ప్రమాదం జరిగినప్పటి నుండి నలుగురు మంత్రులు అక్కడ ఉండి రాత్రి,పగలు పర్యవేక్షిస్తున్నారన్ని, ఏ ఆధారాలతో హర్ష కుమార్ మాటలాడుతున్నారో తెలపాలన్నారు.లేకుంటే తక్షణం హర్షకుమార్ క్షమాపణ చెప్పాలన్నారు.పడవ ప్రమాదంపై హర్ష కుమార్ మాట తీరును మార్చుకోవాలని, గోదావరిలో మునిగి పోయిన బోట్లో ప్రయాణికులపై తప్పుడు ఆరోపణ చేయవద్దని హితవు పలికారు.బోటు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలపాల్సింది పోయి అసాంఘిక కార్యక్రమాలు చేసేందుకు వెళుతున్నారని లేని పోని ఆరోపణకు దిగడం సిగ్గుచేటన్నారు.ఇటువంటి సంఘటనలను రాజకీయ నిరుద్యోగులు ప్రచారానికి వాడుకోవడం విచారకరన్నారు.మాజీ ఎంపి హర్షకుమార్ బాధ్యతాయుతంగా మాట్లాడాలి, రెండు సార్లు ఎంపిగా ఉన్న మీరు ఏం చేశారో తెలుసుకోండి

ఘటనను సంచలనాలకు, రాజకీయాలకు వాడకోవడం దురదృష్టకరమన్నారు. బోటు ప్రమాదంపై ప్రభుత్వం చేయాల్సిదంతా చేస్తుందన్నారు.

అలాగేమాజీ మంత్రి, టిడిపి నేత గొల్లపల్లి సూర్యారావుపై పండుల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నియోజక వర్గంలో దళితులపై దాడి జరిగినా, చింతమనేని ప్రభాకర్ దళితులపై దాడి చేస్తే అప్పుడు మాట్లాడలేని గొల్లపల్లి ఇప్పుడు నోరు మెదపడం విడ్డూరంగా ఉందన్నారు. భూములు ఆక్రమించే మీకు వైఎస్సార్‌సీపీని విమర్శించే అర్హత లేదని,స్థాయి తెలుసుకుని మాట్లాడాలని గొల్లపల్లిని ఈ సందర్భంగా పండుల హెచ్చరించారు.దళితులపై వేధించిన అనేక కేసులతో నిర్భయంగా తిరుగుతున్న చింతమనేనిని అరెస్టు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌దేనన్నారు.రాష్ట్రంలో జగన్ సుపరిపాలన అందిస్తున్నాడని దానిపై కుట్రలు చేస్తే జహించేది లేదని పండుల రవీంద్రబాబు అన్నారు.

## ఘనంగా గురజాడ జయంతి



భీమునిపట్నం: ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో గురజాడ జయంతి ఘనంగా జరిగింది. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుదు గంటా నూకరాజు స్వర్గీయ గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు, భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా.నూకరాజు మాట్లాడుతూ. తెలుగు సాహితీ రంగంలో సమాజంలోని అసమానతలను, రుగ్మతలను ఎత్తిచూపి ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని గంటా నూకరాజు తెలియజేసారు. స్వర్గీయ గురజాడ వెంకట అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాటకాల్లో ఒకటని,, పాఠశాల ఉపాధ్యాయునిగా, లెక్చరర్ గా, డిప్యూటీ కలెక్టరేట్ లో ప్రధాన గుమస్తాగా పనిచేసి ఉత్తమ సేవకులుగా పేరు గాంచారని నూకరాజు చెప్పారు. గురజాడ అప్పారావు రచించిన గ్రంధాల్లో ముఖ్యమైనవి దేశమంటే మట్టికాదోయ్ -దేశమంటే మనుసులోయ్, ఏ దేశమేగిన ఎందు కాలిడినా - చేయెత్తి మొక్కగా , నీభూమి భారతిని -- సొంత లాభం కొంత మానుకో పొరుగువారికి సాయపడవోయ్ వంటి గీతాలు ప్రాముఖ్యతను సంతరించు కున్నాయని తెలిపారు. ప్రతీ ఒక్కరూ శ్రీ గురజాడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వర్గీయ గురజాడ వెంకట అప్పారావు జీవిత చరిత్రమీద విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అవంతి వర్క్‌షాప్ నైపుణ్య శిక్షణ కార్యక్రమం



భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం డిప్లమో విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సిమెన్స్ భాగస్వామ్యంతో గత వారం రోజుల పాటు సాలిడ్ ఎడ్జ్ వర్క్ షాప్ ను నిర్వహించారు ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు మెకానికల్ రంగంలో ఏ విధంగా సాఫ్ట్ వేర్స్ ను ఉపయోగించి వివిధ సూక్ష్మ మరి యు భారీ నమూనాలు తయారుచేయడం విద్యార్థులకు ఈ వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి వారికి తగిన సాఫ్ట్ వేస్ట్ ను ఉపయోగించి అనేక నమూనాలు తయారు చేయించారు ఈ వర్క్ షాపు నైపుణ్య శిక్షణ ద్వారా అనేక భారీ పరిశ్రమల లో పనిచేయుటకు తగిన సామర్థ్యం కల్పించామని ఏ పీ ఎస్ డి సి సెంటర్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ ఏ అర్జున్ రావు ,జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక ,మేనేజింగ్ డైరెక్టర్ కె శ్రావణ్ కుమార్ ,డైరెక్టర్లు చంద్రశేఖర్ ,రాఘవులు పాల్గొన్నారు.

## రఘు ఇంజినీరింగ్ కాలేజ్ ఈవెంట్స్



భీమునిపట్నం:భీమిలి మండలం దాకమర్రి గ్రామం లో ఉన్న రఘు ఇంజినీరింగ్ కాలేజ్ లో శనివారం సివిల్,ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతీ ఆఖరి వారం జరిగే ఈవెంట్స్ లో బాగంగా పలు మోడల్స్ ప్రదర్శించారు. ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులు సరికొత్త సాంకేతిక ఆలోచనలతో వర్షంలో తడిసిన దుస్తులను బద్ర పరుచుట, పక్షవాతం వచ్చిన రోగికి గాని సహాయునికి ఎలక్ట్రికల్ సిస్టం ,సోలార్ కాన్ స్టేటర్ మొదలగు విషయము లపై క్రొత్త మోడల్స్ ను తయారు చేశారు.అదే విదంగా సివిల్ విభాగం విద్యార్థులు ,రకరకాల మోడల్స్ ను తయారు చేసారు. అందులో ముఖ్యంగా పోలవరం ప్రాజెక్ట్,బీచ్ కోతకు నివారణ చర్యలు ,భవనం యొక్క స్కిల్ టెన్ నిర్మాణం మొదలగు మోడల్స్ విద్యార్థులు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరరావు,ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్,విభాగాదిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ మాజీ ఎంపీ శివప్రసాద్ కన్నుమూత







మొదటి పేజీ తరువాయి

చూపులు నాకు బాగా నచ్చాయి. అడగగానే ఒప్పుకుంది. ఆమె పేరు శ్రీలత. భారతీరాజా దగ్గరకు తీసుకువెళ్లి.. రోజాగా పేరు మార్చాం. అలా ప్రేమ తపస్సు సినిమాలో రోజాకు అవకాశం వచ్చింది. సినిమా మధ్యలో ఆ అమ్మాయిని తీసేస్తేనే డబ్బులు ఇస్తానని ఫైనాన్షియర్ అన్నాడు. కానీ నేను ఒప్పుకోలేదు. నేనే సొంతంగా సినిమా తీశాను. 1991లో విడుదలైన ఆ సినిమా యావరేజ్‌గా సక్సెస్ అయ్యింది. ఆ తర్వాత రామానాయుడుకి పరిచయం చేశాను. ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో చేసింది. తమిళంలోనూ పెద్ద హీరోయిన్ అయ్యింది. రాజకీయాల్లోకి కూడా నా ద్వారానే వచ్చింది. 1999లో సత్యవేడు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు రోజా ఎన్నికల ప్రచారానికి వచ్చింది. పిలవగానే ప్రచారం చేసింది. ఆ సమయంలోనే చంద్రబాబు నాయుడు దృష్టికి వచ్చింది. అలా టీడీపీలో చేరింది అని చెప్పుకొచ్చారు.

రంగంలోనూ, నాయకుడిగా ఇటు ప్రజా జీవితంలో తనదైన పంథాలో వెళ్లారు. ఎంపీగా, రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా శివ ప్రసాద్ ఎన్నో సేవలందిం చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. నా తరపున, జన సైనికుల తరపున శివప్రసాద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు..





# సంఘ సంస్కర్త గురజాడ

## మహాకవి గురజాడ అప్పారావుకు ఘన నివాళి



విశాఖ సిటీ : మహాకవి గురజాడ అప్పారావు సంఘ సంస్కర్తగా కన్యాశుల్కం తదితర గ్రంధాల రచనలతో సమాజాన్ని సంస్కరించినట్లు రాష్ట్ర మార్కెటింగ్ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మోపిదేవి వెంకటరమణ గురజాడ జన్మదినం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ద్వారకానగర్ కూడలిలోని గురజాడ విగ్రహానికి శనివారం ఆయన పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు కలంతో సామాజిక రుగ్మతులపై రచనలు చేసినట్లు పేర్కొన్నారు. కన్యాశుల్కం, దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషు లోయ్ నినాదం నేటికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నట్లు వెల్లడించారు.

న్యూడిల్లీలో రాష్ట్ర ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు వి. విజయ సాయి రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు ఎం.వి.వి సత్యనారాయణ, గాజువాక శాసనసభ్యుడు తిప్పలనాగిరెడ్డి, పెందుర్తి శాసనసభ్యుడు అదీప్‌రాజు, జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్, అదనపు కమిషనర్-1 ఏ.వి.రమణి, ఏడిసి-3 సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు మళ్ళ విజయప్రసాద్, కొయ్య ప్రసాదరెడ్డి, వంశీక్రిష్ణ శ్రీనివాస్, అక్కరమాని విజయనిర్మల ఐ.ఎన్.టి.యు.సి కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తదితరులు హాజరైనారు.



విశాఖ పర్యటనలో భాగంగా విశాఖ చేరుకున్న యంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని దుశ్సాలువ, గజమాలతో వైఎస్ఆర్ సీపీ రాష్ట్రకార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ఘనంగా సత్కరించారు. పార్టీ అభివృద్ధిలో, రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విజయసాయిరెడ్డి సేవలు మరింత విస్తృతం కావాలని, ఆయన అడుగుజాడలలో నడుచుకుంటూ ఆయన సూచనలు, సలహాల మేరకు మహా నగర ఎన్నికల్లో గెలుపునకు కృషి చేస్తామని చొక్కాకుల ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైరా ప్రీరిలీజ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన యంపీ విజయసాయిరెడ్డి

### స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకోవడం అభినందనీయం



విశాఖ సిటీ : మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి "సైరా" జీవిత కథ ఆధారంగా మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నిర్మించిన సైరా సినిమా ప్రీరిలీజ్ పోస్టర్‌ను యంపీ విజయసాయి రెడ్డి, మంత్రులు మోపిదేవి వెంకట రమణ, అవంతి శ్రీనివాస్ చేతుల మీదుగా క్రాంతి పిక్చర్స్ బాబి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం సైరా చిత్రం గురించి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ కుటుంబ కథా చిత్రాల కాలం పోయి ప్రేమ కథా చిత్రాలుతో ప్రేక్షకులకు విసుగు కలిగిస్తున్న తరుణంలో స్వాతంత్ర్య సమరయోధుని తలచుకుంటూ వారి యొక్క జీవితగాధను ఆధారంగా చేసుకుని సైరా సినిమాను తెరకెక్కించడం అభినందనీయనమన్నారు. ప్రముఖ హీరో చిరంజీవి సైరా పాత్రధారునిగా అభిమానులను అలరించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం జగన్‌ను కలిసిన టీటీడీ చైర్మన్, ఈఓ

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో ఏవీ ధర్మారెడ్డిలు కలిశారు. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిసిన వారు తిరుమల బ్రహ్మోత్సవాలకు ఆయన్ని ఆహ్వానించారు. ఈ నెల 30నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనుండగా, మొదటిరోజున ముఖ్యమంత్రి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించకున్నారు.

## శ్రీశైలానికి పెరిగిన వరద

శ్రీశైలం: శ్రీశైలం డ్యాంకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో మూడు క్రస్ట్‌గేట్లను ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, తుంగభద్ర, హంద్రీ నుంచి శ్రీశైలానికి 1,60,087 క్యూసెక్కుల వరద వస్తోంది. డ్యాంలో 884.80 అడుగుల వద్ద 214.3637 టీఎంసీల నిల్వలు ఉన్నాయి. కుడిగట్టు, ఎడమగట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తున్నారు.

# విశాఖ తీరాన్ని కాపాడుకుందాం



## గీతం అధ్యక్షుడు శ్రీభరత్

విశాఖ సిటీ : విశాఖ తీరాన్ని కాలుష్యం నుంచి ముఖ్యంగా మానవ వ్యర్థాలు, ప్రమాదకర ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ళతో నింపకుండా కాపాడుకోవలసిన భాద్యత నగర పౌరుల పై ఉందని గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు.

తీర ప్రాంత సంరక్షణ దినోత్సవం సందర్భంగా ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు నిర్వహించిన తీర ప్రాంత సంరక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విశాఖ తీరం ఆహ్లాదానికి, పర్యాటకులను ఆకర్షించడానికి పేరు పొందిందని, అలాగే అరుదైన ఆలివ్ రెడ్లే తాబేళ్ళ రాకకు చిరునామాగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు సముద్ర గర్భంలోకి చేరి జీవరాశులను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

బీచ్ పరిరక్షణకు విద్యార్థులకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో మా సంస్కృతి కళాపరిషత్ అధ్యక్షురాలు దువ్వాడ లక్ష్మీ భార్గవి, ఎ.ఎస్.రాజా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.లారెన్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత భాగస్వామ్యంతో తీర ప్రాంత పరిశుభ్రత సాధ్యం

## యంపీ వి.విజయసాయి రెడ్డి





ఆంధ్రవిశ్వవిద్యాలయం : యువత భాగస్వామ్యంతో తీర ప్రాంత పరిశుభ్రత సాధ్యపడుతుందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ, పోలీస్ శాఖ, వివిధ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన తీరప్రాంత పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రకృతి సమతుల్యతను పరిరక్షించాల్సిన బాధ్యతను ప్రతీ వ్యక్తి గుర్తుంచు కోవాలన్నారు. తీర ప్రాంతాన్ని పరిశ/భ్రంగా ఉంచడంతో పాటు నగరంలో విస్తారంగా మెక్కలు నాటాలన్నారు. రాష్ట్రంలో రానున్న 5 సంవత్సరాల కాలంలో 25 కోట్ల మెక్కలను నాటాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షిస్తున్నారన్నారు.

పర్యాటక శాఖ మంత్రి ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ నెలలో ఒక రోజు మెక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా విశాఖ నగరాన్ని నిలపాలని సూచించారు. జిల్లా ఇంచార్జి మంత్రి మోపిదేవి వెంకట రమణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం బాగుంటంఉందన్నారు. సముద్ర తీరాన్ని సంరక్షించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక రాజధానిగా నిలుస్తుందన్నారు. తద్వారా యువతకు ఉపాధి పెరుగుతుందన్నారు.జీవవైవిధ్యతను పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.వి..వి సత్యనారాయణ, పోలీస్ కమీషనర్ ఆర్.కె మీన, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, వీఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పోలీసు ఉన్నతాధికారులు, ఏయూ రెక్టార్ ఆచార్య



ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తీర ప్రాంతాన్ని శుభ్రం చేశారు.







విశాఖ శ్రీ శారదా పీఠంలో శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి ఆశీర్వాదం తీసుకుంటున్న టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పేరాడ తిలక్





# హెల్మెట్ లేని వారిపై 732 కేసులు



విశాఖ క్రైం : విశాఖపట్నం జిల్లాలో హెల్మెట్ లేని వారిపై శనివారం రవణా శాఖ మరియు పోలీసు శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో 242 కేసులను నమోదు చేయడం జరిగింది. వాటితో పాటుగా సైలెన్సర్ లేకుండా మరియు సైలెన్సర్ సవరణ చేసుకొని శబ్ద కాలుష్యానికి కారణమౌతున్న వాహనములపై 9 కేసులు నమోదు చేయడం జరిగింది. గత 3 వారాలుగా పోలీసు మరియు రవాణా శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనఖీలను నిర్వహించి 802 కేసులను నమోదు చేయడం జరిగింది. వాటిలో హెల్మెట్ లేని వారిపై 732 కేసులు సైలెన్సర్ సవరణ చేసి శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనముల పై 72 కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీదారులు డి.పి. రంగారావు, ఆర్.అనిల్, ఆర్.వెంకటరావు, టి.వేణు గోపాలరావు, యం.ఎస్.వి.ప్రకాష్ రావు, జి.సత్యనారాయణ, వి.వెంకటరావు, రోఖమున్నిసా, అమృత కుమారి, ట్రాఫిక్ పోలీసులు ఆనందపురం ఎస్.ఐ. మహేశ్, 3 టౌన్ ఎ.ఎస్.ఐ. దుర్గ రావు, 2 టౌన్ సి.ఐ. ప.రంగనాద్, గోపాలపట్నం ట్రాఫిక్ సి.ఐ ఉమాకాంత్, ఆరిలోవ ఎస్.ఐ. కె. సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com